# కర్నూలు | నంద్యాల వార్త

17 మే 2025 శనివారం పేజీలు 4


## స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్రలో అందరినీ భాగస్వామ్యులను చేయండి

**–జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా**

**నంద్యాల, మే 16, ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రతినెల మూడవశనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో అందరు భాగస్వామ్యులు కావాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆమె స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర అమలుపై ఉన్నతాధికారులు, మండల అధికారులతో టెలీకాన ్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఈనెల17న మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర లో నేటి వరకు నిర్వహించిన కార్యక్రమాలకు సంబంధించి ఫోటోలను, అంశాలను ప్రతికార్యాలయంలో గోడకు తగిలించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టరు జిల్లాలోని మండల స్పెషల్ అధికారులు, ఎంపిడిఓలు, తహశీల్దార్లను ఆదేశించారు. వేడి ప్రభావాన్ని తగ్గించేందుకు ముఖ్యమైన కూడళ్లు, బస్టాఫ్, మతపరమైన ప్రదేశాలు, ప్రజలు ఎక్కువగా ఉండే చోట షేడెడ్‌నెట్‌లను ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టరు ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలు, గృహాలపైకప్పుల వేడిని తగ్గించేందుకు వైట్ పెయింటు వేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. జంతువుల కోసం విచ్చలవిడిగా మట్టి గిన్నెలను ఏర్పాటుచేయాలన్నారు. వేడిని తగ్గించడం, పారిశుద్ధ్యం, ప్రజాసంక్షేమంలో నిమగ్నమైన ఫ్రంట్‌లైన్ కార్మికులు, వాలంటీర్లు, ఎస్‌హెచ్‌జిలు, ఎన్‌జిఓలు అందించిన సహకారాలను గుర్తించి బహుమతులను అందజేయాలన్నారు. కమ్యూనిటీ, గృహస్థాయిలలో స్వయంగా చేసే పద్ధతులతో సహనీటి సంరక్షణ అవగాహన ప్రచారాలను ఏర్పాటుచేయాలన్నారు. స్థానిక కేబుల్ నెట్‌వర్క్‌లు, ఆటోలు, వాట్సాఫ్‌ల



ద్వారా హీట్‌వేవ్ అవేర్‌నెస్ పోస్టర్లు, ఆడియో సందేశాలను ప్రచారం చేయాలన్నారు. ట్యాంకులను రీఫిల్ చేయడం, షేడెడ్ ఎన్‌క్లోజర్లను నిర్ధారించడం, వాటి స్థితిని పర్యవేక్షించడానికి పశువైద్య బృందాలను చేర్చడం ద్వారా గ్రామీణ పెరి-అర్బన్ ప్రాంతాల్లో పశువుల కోసం నీరు ఉండేలా చూడాలని కలెక్టరు సూచించారు.

## సచివాలయాలలో ఇదేమీ నిరక్ష్యం రా.. బాబూ..!

**: అటకెక్కిన సచివాలయాల పనితీరు**

**: సచివాలయాలలో జగనన్న పోటో**

**: ఆలస్యంగా రావడం.. ముందుగా వెళ్ళుతున్న సిబ్బంది**




**ప్యాపిలి మే16ప్రభాత వార్త:**




గ్రామ స్థాయిలో ప్రభుత్వ పాలనను అందించడం కోసం ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ అ న్త వ్య న్త ం గా మారింది. సిబ్బంది కూడ ఆలస్యంగా రావడం తొందరగా పోవడం తప్ప ప్రజలకు అందిస్తున్న సేవలు శూన్యం. గ్రామాలలోని సచివాలయంలో అన్ని శాఖల ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదు. సచివాలయాలలో పాలకుల ఫోటోలు మార్చలేని స్థితిలో ఉద్యోగులు ఉండటం శోచనీయం. ఇప్పటికి సచివాలయాలలో మాజీ సీఎం జగన్ ఫోటోను ఉంచడం సిబ్బంది నిర్లక్ష్యానికి నిదర్శనం. మండలంలోని సచివాలయాలలో నెలకొన్న అస్తవ్యస్త పాలనపై ప్రభాతవార్త కథనం.



2లో

# సీఎం పర్యటనకు ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్

**కర్నూలు, మే 16, ప్రభాతవార్త :**

ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నెల 17 వ తేదీన ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో శుక్రవారం ఉదయం ప్రజా వేదిక, సి క్యాంప్ రైతు బజార్, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పార్క్ భూమి పూజ కార్యక్రమాలకు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఏపీ సీఎం ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజా వేదిక వద్ద చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు.. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పిజిఆర్ఎస్) కి సంబంధించి ప్రజల నుండి అర్జీలు తీసుకునేందుకు గాను కౌంటర్ ఏర్పాటు చేయడంతో పాటు బ్యానర్ కూడా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డ్వామా, డిఆర్డిఎ పిడి లను ఆదేశించారు.. స్టేజ్ ఏర్పాట్లు, స్టాల్స్ ఏర్పాట్లు, కాన్వాయ్, విఐపి పార్కింగ్ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలిస్తూ సంబంధిత అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పార్క్ ఏర్పాట్లను పరిశీలిస్తూ పరిసర ప్రాంతాల్లో కిందకి ఉన్న కరెంట్ తీగలను 20 అడుగుల పైకి లేపాలని కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.... అనంతరం సి క్యాంప్ రైతు బజార్ లో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలిస్తూ షాప్ లు అన్ని మునుపటిలాగే తెరిచి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







### పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి టీజీ భరత్



**కర్నూలు హాస్పిటల్, మే 16, ప్రభాతవార్తః**

కరూ ్నలులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను రాష్ట్ర పరి శ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పరిశీలించారు. సి క్యాంపు రైతు బజార్‌లో మినిట్ టు మినిట్ సిఎం చంద్రబాబు కార్యక్రమానికి అనుగుణంగా ఏర్పాట్లు ఎలా చేశారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతు బజారులో ఇంకా పెడింగ్‌లో ఉన్న పారిశుద ్య పనులు వెంటనే పూర్తిచేయాలని మంత్రి అదేశించారు. ఈరైతు బజారు విస్తరణకు సంబంధించి ముఖ్యమంత్రితో చర్చిస్తామని మంత్రి తెలిపారు.

## ఆపరేషన్ సింధూర్ విజయవంతం

**– మంత్రి టీజీ భరత్**

**కర్నూలు హాస్పిటల్, మే 16, ప్రభాతవార్తః**

పాకిస్తాన్ ఉగ్రమూకలపై భారత సైన ్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో ఎన్డీయే పక్షాలు చేపట్టిన తిరంగా యాత్రలో భాగంగా శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయ నుండి ప్రారంభమైన యాత్రను మంత్రి టీజీ భరత్ పాల్గొని ప్రారంబిచారు. యాత్రకు టిడిపి జిల్లా అధ్యక్షులు పి తిక్కారెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్, మాజీ మంత్రి కెఈ ప్రభార్, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే పార్థసారధి, బిజెపి జల్లా అధ్యక్షులు రామకృష్ణ, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సురేష్ పాటు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ప్రజల భాగస్వామ ్యంతో ప్రధాని నరేంద్ర మోడీ అపరేషన్ సింధూర్‌కి విరోచితంగా పోరాడి విజయం సాధించిన భారత త్రివిధ దళాల సైనికులకు మద్దతుగా అత్మీయమైన సంఘీభావం తెలియజేస్తు జిల్లా పరిషత్ కార్యాలయం నుండి కలెక్టర్ అఫీసు వరకు తిరంగా ర్యాలీని నిర్వహించడమైంది. కార్యక్రమంలో టిడిపి నాయకులు వై నాగేశ్వర్‌రావు యాదవ్, కెవి సుబ్బారెడ్డి, నంద్యాల నాగేంద్ర, పద్మలతారెడ్డి, పెరపోగు రాజు నంది మధు, జేమ్స్, రామాంజనేయులు, పాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.




## మంత్రి చెప్పాడని రెడ్‌బుక్ రాజ్యాంగం అమలుచేస్తే ..

# మూల్యం చెల్లించుకోవాల్సిందే..!

**– ఎలాంటి ఘర్షణ లేకుండా చల్లా విఘే ్నశ్వర్‌రెడ్డిపై హత్యయత్నం కేసునమోదు చేయడం దారుణం**

**మంత్రి గారు అక్రమ కేసులతో ఫ్యాక్షనిజానికి బీజం వేయెద్దని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్న ప్రభుత్వం బనగానపల్లె నియోజకవర్గంలో మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి కూడ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై రెడ్‌బుక్ రాజ్యాంగం లాగ అక్రమ కేసులు నమోదు చేయిస్తున్నారని మంత్రి అదేశించారని అక్రమ కేసులు బనాయించే పోలీసు అధికారులు సైతం మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హెచ్చరించారు.**

**బేతంచెర్ల, మే 16, ప్రభాతవార్తః**

బనగానపల్లె నియోజకవర్గంలోని అవుకు వైఎసా ్రర్‌సీపీ నాయకులు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి అరెస్టుపై ఆయన బేతంచెర్ల పోలీస్‌స్టేషన్ వద్ద విలేఖరులతో మాట్లాడారు. ఈసందర ్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ అవుకు పట్టణంలో శ్రీచెన్నకేశవస్వామి తిరునాల మహోత ్సవం అనాదిగా వైభవంగా జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా గురువారం జరిగిన రథోత ్సవం కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సా ్రర్‌సీపీ నాయకుడు చల్లా విఘ్నేశ ్వర్‌రెడ్డిపై అక్రమ కేసు నమోదుచేయడం సరికాదన్నారు. రథోత్సవం సందర ్భంగా టిడిపి నాయకులు వెంకటరమణ నాయక్, గ్రామస్థులు చల్లా విఘ్నేర్‌రెడ్డి పాల్గొనడం జరిగిందని ఉత్సవాలను చిత్రీకరించే డ్రోన్లు, విడియోల్లో సైతం ఎలాంటి ఘర్ష ణలు జరకగపోయినా చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి అక్రమంగా అరెస్టు హత్యాయత్నం కేసు బనాయించడం సరికాదన్నారు. టిడిపి నాయకుడు వెంకటరమణ నాయక్ ఫిర్యాదు చేశాడని పోలీసులు ఓ వివాహం కోసం వెళ్తున్న వైఎస్సా ్రర్‌సీపీ నాయకుడు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డిని బనగానపల్లె వద్ద అరెస్టుచేసి బేతంచెర్ల పోలీస్‌స్టేషన్‌కు తరలించారన్నారు. ఎలాంటి ఘర్షణ లేకపోయినా మంత్రి అదేశించాడని అక్రమంగా హత్యయత్నం కేసు పెట్టడం సరికాదన్నారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు అవుతుందని ఇందులో భాగంగా బనగానపల్లె నియోజకవర్గంలోను మంత్రీ బీసీ జనార్ధన్‌రెడ్డి రెడ్‌బుక్ రాజ్యాం గాన్ని అమలుచేస్తు ఇప్పటికే వందమంది వైసీపీ నాయకులు, కార్యకర్తలపై మంత్రి అదేశాలతో అక్రమ కేసులు బనాయించారన్నారు. ఇలాగే మంత్రి చెప్పారని థర్డ్ డిగ్రీ అక్రమ కేసులు బనాయిస్తే భవిష్యత్తులో జగన్ ఆద్వర్యం లో మళ్లీ అధికారంలోకి వస్తామని అప్పుడు అక్రమ కేసులు బనాయించిన ప్రతి అధికారిపై చర్యలు ఉంటాయని మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిం చారు. గతంలో ఫ్యాక్షన్‌లతో ఎన్నో కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయని వాటిని మళ్లీ గ్రామాల్లో అక్రమ కేసులు బనాయించి మొదటిరోజుల్లా ఫ్యాక్షనిజానికి కారణం కావద్దని మంత్రి బీసీకి విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయ తెలిపారు. ఆయనతోపాటు వైఎస్సా ్రర్‌సీపీ నాయకులు ఉన్నారు.



## ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత

**: 1700 మంది పోలీసులతో భారీ బందోబస్తు : జిల్లా ఎస్పీ**



**కర్నూలు, మే 16, ప్రభాతవార్త :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కర్నూలు పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. నంద్యాల చెక్ పోస్టు సమీపంలోని కేంద్రీయ విద్యాలయం కు ఎదురుగా ఉన్న మెగా సిరి ఫంక్షన్ హాల్ లో పలు సూచనలు, సలహాలు చేసి దిశా నిర్దేశం చేశారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... కర్నూలు పట్టణంలో గౌరవ ముఖ్యమంత్రి గారు పర్యటించే రూట్ రూఫ్ టాప్ ప్రాంతాలలో, సిఎం కాన్వాయ్, సభ ప్రాంగణం , తదితర ప్రాంతాలలో బందోబస్తు విధులు నిర్వహించే మఫ్టీ పోలీసులు , స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు , పోలీసు జాగిలాలు, బాంబ్ స్క్వాడ్ బృందాలతో పోలీసు అధికారులు , పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏలాంటి సంఘటనలు జరగకుండా భద్రత పరంగా పకడ్బందీగా విధులు నిర్వహించాలన్నారు. వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూసుకో వాలన్నారు. అడిషనల్ ఎస్పీలు 4 గురు , 11 మంది డిఎస్పీలు, 53 మంది సిఐలు, 101 మంది ఎస్సైలు , 383 మంది ఎఎస్సైలు / హెడ్ కానిస్టేబుళ్ళు , 680 మంది కానిస్టేబుళ్ళు , 51 మంది మహిళా పోలీసులు, 416 మంది హోంగార్డులు, 5 సెక్షన్ల ఏ ఆర్ సిబ్బంది, 6 స్పెషల్ పార్టీ బృందాలను బందోబస్తు విధులకు కేటాయించారు. కర్నూలు జిల్లా ఎస్పీతో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ కర్నూలు రేంజ్ పరిధిలోని అడిషనల్ ఎస్పీలు, డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు , పోలీసు సిబ్బంది ఉన్నారు.

# ఎవరికి వారే..యమునా తీరే..!

- కూటమిలో జనసేన బూచాట
- పట్టుకోసం ఎవరి దారి వారిది
- అలకబూనిన సీనియర్ నాయకులు



**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు పూర్తియినా కూటమిలో ఉన్న పార్టీల మధ్య సమన్వయం నేతి బీరకాయలో నేయి ఉన్న అందంగా ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. 2024 ఎన్నికల్లో వైసిపిని గద్దె దించడానికి టిడిపి, జనసేన, బీజేపి కూటమిగా ఏర్పడి బరిలో దిగాయి. 2024 ఎన్నికల్లో చేజిక్కిన అధికారంలో కూడా ఆ మూడు పార్టీలు దామాషా పద్ధతిలో అధికారాన్ని పంచుకున్నాయి. అంతవరకు బాగానే ఉన్నా నియోజకవర్గంలో చూస్తే కూటమిలోని జనసేన పార్టీ మధ్య సరైన సమన్వయం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.**

**ఎమ్మిగనూరు క్రైం, మే 16 ప్రభాతవార్త:**

కూటమిలో మెజార్టీగా నిలుస్తున్న టిడిపిలో వర్గ పోరు చాప కింద నీరులా బలపడుతున్నట్టు పార్టీ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత నిన్న..మొన్న వచ్చిన నాయకులకే ప్రాధాన్యత ఇస్తున్నారే తప్ప పార్టీ కోసం ఏళ్ల తరబడి జెండా మోసి పార్టీ గెలుపు కోసం కష్ట పడిన నాయకులకు గుర్తింపు లేదని సీనియర్ నాయకులు అలకబూనినట్లు సమాచారం. దీంతో ఎవరికి వారుగా వారి వారి గాడ్ ఫాదర్‌లతో పార్టీ అధిష్టానం వద్ద పట్టు సాధించి పదవులు సంపాదించడానికి నాయకులు పడుతున్న తాపత్రయాలు దాచినా దాగడం లేదనే అభిప్రాయాలు ఉన్నాయి. ఈ క్రమంలో కొందరు సీనియర్ నాయకులు కూటమి పార్టీలో అలకబూని పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండడం విమర్శలకు దారితీస్తోంది."

**– జనసేన బూచాట..!**

ఎవరు నమ్మినా..నమకున్నా..ఎమ్మిగనూరు నియోజకవర్గంలో జనసేనలో అంతా నాయకులే తప్ప కార్యకర్తలన్న వారు లేకుండా పోయినట్లు తెలుస్తోంది. ఆయా కారణాలతో జనసేన వైపు మొగ్గు చూపేవారు అధికంగానే ఉన్నప్పటికి వారిని అక్కున చేర్చుకునే నాయకు(రా)లే కరువైన పరిస్థితి ఉందని కొంతమంది కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. జనసేన నాయకురాలు జిల్లాలో నివాసం ఉండడంతో కార్యకర్తలు తమ బాధలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఆందోళన చెందుతున్నారు. కేవలం పార్టీ కార్యక్రమాల్లో మాత్రమే దర్శన మిస్తూ.. అనంతరం అందుబాటులో లేకపోవడం తో కార్యకర్తలు నిరాశలకు గురవుతున్నారు. అందుకు తగ్గట్టుగానే జనసేన నాయకత్వం కూడా వచ్చినోడు వస్తాడు..ఉన్నోడు ఉంటాడు.. పోయినోడు పోతాడు..అన్న చందంగా ఏమీ పట్టించుకోని పరిస్థితి స్పష్టంగా తెలుస్తోంది. పవన్ కళ్యాణ్ మీద అభిమానంతో వచ్చిన వారు..నమ్మకంతో వచ్చిన వారు..ఒకవైపు ఉండగా అధినేత నాయకత్వ బాధ్యతలు ఇస్తే పార్టీని బలోపేతం చేయాలన్న లక్ష్యంతో వున ్న వారు ఇంకొంతమంది.అయితే జనసేన అధినాయకత్వం మాత్రం తమకు ఎవరైనా ఒకటే అన్న చందంగా వచ్చిన ప్రతి ఒక్కరూ తనకు తాను నాయకులు అని చెప్పుకునే వెసులుబాటు కల్పించిన నేపథ్యం కనిపిస్తుంది. జిల్లా, మండల, గ్రామస్థాయిల్లో కార్యవర్గాలు ఏర్పాటు చేయలేకపోయిన జనసేన పార్టీ అని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. దీంతో ఏదైనా కార్యక్రమాలు చేయాలని పిలుపునిస్తే పది మంది పోగవ్వడం గగనంగా మారిపోయిందనే చర్చ జోరుగా సాగుతోంది. పవన్ కళ్యాణ్ మీద అభిమానంతో విడివిడిగా వచ్చేవారున్నా వారందరినీ కలివిడిగా ఒక చోటకు చేర్చగల నాయకత్వం ఎమ్మిగనూరు నియోజకవర్గంలో లేకపోయిందనే విమర్శలు ఉన్నాయి. అందుకే కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా వున్న జనసేన పార్టీని ఎవరూ పట్టించుకున్న దాఖాలాలు లేకపోయాయి. ప్రభుత్వ పరంగా ఏవైనా కార్యక్రమాలయితే ఆహ్వానం లేకపోయినా ఏ మంత్రి పక్కనో, ఎమ్మెల్యే పక్కనో ఫోటోలో కనిపించేందుకు జనసేన నాయకులు తపన పడిపోతున్నారు. కొంతమంది అయితే కార్యక్రమం ప్రారంభమవ్వడానికి గంట ముందే వేదిక వద్దకు చేరిపోయి ఏదో ఒక కుర్చీని అతుక్కుపోతున్న పరిస్థితి. మంత్రి స్థాయిలో, ఎమ్మెల్యే స్థాయిలో వున్నవారు జనసేన నాయకులను, కార్యకర్తలను ఎటూ వారిని పిలిచే పరిస్థితి వుండదు గనుక తాము కూడా కూటమి ప్రభుత్వంలో భాగస్వాములమేనని చెప్పుకునేందుకు నానా తంటాలు పడుతున్న వారున్నారంటే అతిశయోక్తి కాదు. అదలా వుంచితే..

• వివరాలు 2లో

## నూతన వధూవరులు.. సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి

**: నిండు మనసుతో ఆశీర్వదించిన మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్..**





**కర్నూలు విద్య మే 16 ప్రభాతవార్త:**

టీజీ వెంకటేష్ గారి జన్మదిన సందర్భంగా పెళ్లి చేసుకున్న జంటలందరూ జీవితాంతం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. స్థానిక మోర్య ఇన్ కాంప్లెక్స్, పరిణయ ఫంక్షన్ హాల్ నందు ఈరోజు వివాహం చేసుకున్న జంటలం దరికీ టీజీ కుటుంబ సభ్యులందరూ తమ ఆశీర్వాదాన్ని అందజేశారు. పెళ్లి చేసుకున్న 75 జంటలకు ఒక్కొక్క జంటకు 80వేల రూపాయలు చొప్పున డీడీలను, చెక్కులను రాష్ట్ర మంత్రివర్యులు టీజీ భరత్ దంపతులు అందజేశారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ పెళ్లి చేసుకుని కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న వారు ఎటువంటి చెడు వ్యసనాలకు లోను కాకుండా ఆరోగ్యంగా ఉంటూ సంసారాన్ని చక్కదిద్దుకోవాలన్నారు. తన కుమారుడు మంత్రి భరత్ తో పాటు కుటుంబ సభ్యుల సహకారం ఉన్నందునే తాను సేవా కార్యక్రమాలు నిర్వహించగలుగుతున్నాననీ అన్నారు. తాము చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాల్లో ఎటువంటి రాజకీయ లబ్ధిని కోరుకోవడం లేదని, రాజకీయాల్లోకి రాక ముందు నుంచి కూడా తాము ఎన్నో కార్యక్రమాలు చేసామని టీజీ తెలిపారు. స్థానికంగా ఉంటూ ఇక్కడి ప్రాంత ప్రజల అభివృద్ధికి తమ వంతుగా సహకారం అందించాలన్నదే తమ కుటుంబ ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. మంత్రిగా టీజీ భరత్ కూడా ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో రాజకీయాల్లోకి వచ్చారని, మంత్రిగా కర్నూలు జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు. పరిశ్రమలు రాకుండా కొంతమంది అడ్డుపడుతున్నారని, వారి గురించి తెలుసుకొని అటువంటి వారికి దూరంగా ఉండాలన్నారు. పరిశ్రమల రాకతో ఎంతోమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తద్వారా ఆ ప్రాంతం అంతయు అభివృద్ధి చెందుతుందని టీజీ వెంకటేష్ తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఎవరైతే ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తారో అటువంటి వారిని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి టీజీ రాజ్యలక్ష్మి, శ్రీమతి టీజీ శిల్ప, టీజీ కుటుంబ సభ్యులు సునీల్, కృష్ణజోష్ణ, రవిరాజ్, మోర్య తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక కార్యాచరణ ప్రణాళికలపై నివేదికలు ఇవ్వండి : జిల్లా కలెక్టరు



**నంద్యాల, మే 16, ప్రభాతవార్త ప్రతినిధి**
ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో రాష్ట్రప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా ప్రణాళికలు రూపొందించి నివేదికలు ఇవ్వాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అభివృద్ధి 2025-2026 కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనపై అధికారులతో కలెక్టరు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిఇఒ వేణుగోపాల్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొనానరు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు జి.రాజకుమారి మట్లాడుతూ వ్యవసాయానికి సంబంధించి 50 ఎకరాల్లో సాగవుతున్న ప్రకృతి వ్యవసాయానికి అదనంగా మరో 25 ఎకరాలకు పెంచే ప్రణాళికలు ఇవ్వాలని జిల్లా వ్యవసాయాధికారిని ఆదేశించారు. డ్రోన్ టెక్నాలజీ ద్వారా వ్యవసాయాన్ని చేపట్టేందుకు ఇదివరకే 40 డ్రోన్స్ వినియోగించారని, మరో 40 డ్రోన్ల వినియోగం పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యానవనానికి సంబంధించి పోస్ట్‌ప్రొడక్షన్‌లో భాగంగా కాపునకు వచ్చిన పండ్లను కవర్స్ వేసే ప్రక్రియ చేపడితే అధిక దిగుబడి వస్తుందని, ఈ దిశగా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. కోల్డ్ స్టోరేజి యూనిట్స్, కలెక్షన్ సెంటర్ల వివరాలను నివేదికలో చేర్చాలన్నారు. పశుసంవర్ధకశాఖు సంబంధించి జిల్లాలో 77వేల మంది దగ్గరే పశుసంపద ఉందని, లక్షకు పెంచేలా చర్యలుతీసుకోవడంతో పాటు పాల ఉత్పత్తిని పెంచాలన్నారు. మత్స్యశాఖకు సంబంధించి 63వేల మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి పెంచడంతో పాటు సీడ్ ఉత్పత్తిని పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. మైనింగ్‌కు సంబంధించి పరిశ్రమలను వినియోగం తెచ్చేలా చర్యలు తీసుకోవడంతో పాటు పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల నుంచి ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్‌శాఖకు సంబంధించి పిఎం సూర్య ఘర్ ద్వారా కనెక్షన్లు అందజేసి లబ్దిదారులను పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. పిఎం కుసుమ్‌కు సంబంధించి 500 ఎకరాల భూసేకరణ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎపిటూరిజం స్టార్‌హోటల్ కోసం రెండు ఎకరాల స్థలం కేటాయించామని, వాటినిర్మాణానికి సాధ్యసాధ్యాలను పరిశీలించి తదుపరి చర్యలు గైకొనాలని టూరిజం అధికారులను కలెక్టరు ఆదేశించారు. అలాగే రవాణా, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి, నేషనల్ హైవే, హౌసింగ్, టిడ్కో, స్కిల్ డెవలప్‌మెంట్ , ఉపాధికల్పన, ఆర్‌డబ్ల్యుఎస్. పబ్లిక్ హెల్త్, డిఆర్‌డిఎ, మెప్మా, డ్వామా, ఇరిగేషన్, గ్రౌండ్‌వాటర్, సివిల్‌సప్లయి, విద య,వైద్య, ఆరోగ్యశాఖ, స్త్రీశిశుసంక్షేమశాఖ, కార్మికశాఖ, ఆర్‌టిసి, ఫుడ్‌సేఫ్టీ, ఎస్‌సి కార్పొరేషన్, తదితర శాఖల కార్యాచరణ ప్రణాళికలను కలెక్టరు పరిశీలించి చేర్చవలసిన అంశాలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

## సచివాలయాలలో ఇదేమీ నిరక్ష్యం రా.. బాబూ..!

**(మొదటి పేజీ తరువాయి ) :** మండలంలోని చంద్రపల్లి, పిఆర్.పల్లె గ్రామ సచివాలయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ ఫోటో ఉండటం చర్చనీయాంశంగా మారింది. జగన్ పై ప్రేమ ఉంటే సిబ్బంది ఇళ్లలో పెట్టుకోవా లని పచ్చ నేతలు చురకలు అంటిస్తున్నారు. మండలంలోని సచివాలయ అధికారులు, సిబ్బంది సమయ పాలన పాటించడం లేదు. మధ్యాహ్నం 11:30కు రావడం సాయంత్రం నాలుగున్నరకే బ్యాగులు సర్దుకొని వెళ్ళిపోవడం రివాజుగా మారింది. ప్యాపిలి మండలంలోని సచివాలయ ఉద్యోగులు ఎప్పుడు వస్తున్నారో, ఎప్పుడూ వెళ్ళు తున్నారో దేవునికే ఎరుక అని ప్రజలు చమత్కరిస్తున్నారు. రైతు భరోసా కేంద్రాలు రైతులకు అందుబాటు లేకుండా ఎప్పుడు మూతపడే ఉంటా యని అన్నదాతలు వాపోతున్నారు సచివాలయాలపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వ ఆశయాలకు తూట్లు పొడిచి సచివాలయాలను భ్రష్టు పట్టిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోని ప్రక్షాళన చేయాలని గ్రామాల ప్రజలు కోరారు...

**ఎవరికి వారే..యమునా తీరే..!**

ఎమ్మిగనూరు నియోజకవర్గంలో కూటమి పార్టీల మధ్య పొసగని పరిస్థితులు ఉత్పన్నమయ్యాయని అనేక ఉదంతాలు చాటిచెప్పాయి. ఈనేపథ్యంలో కార్యకర్తలకు అండగా లేని జనసేన పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఇంకెంత కాలం వుంటుందో వేచి చూడాల్సిందే అంటున్నారు జనసేన కార్యకర్తలు.

**- పట్టుకోసం ఎవరి దారి వారిది..!**

2024 ఎన్నికల్లో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న జనసేన పార్టీ నాయకులు సంపూర్ణంగా చలాయించవచ్చని ఆశపడ్డారు. కానీ ఆ ఎన్నికల్లో విజయం సాధించిన ప్రజాప్రతినిధి తన పవర్ను పూర్తిగా ఓ వ్యాపార వేత్త చేతిలో పెట్టడంతో అటు జనసేన నాయకులు, ఇటు టిడిపి సీనియర్ నాయకులు అలకబూలినట్టు తెలుస్తోంది. దీంతో ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిన నాయకులు ప్రసుత్తం స్తబ్దుగా మారడంతో ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని కూటమి పార్టీ నాయకులు వన్ సైడ్‌గా ప్రయాణిస్తున్నట్టు విమర్శలు ఉన్నాయి. అవకాశం కోసం చూస్తున్న కొందరు సీనియర్లు తమ అవసరం వచ్చినప్పుడు టిడిపిలోనే తమ శక్తి సామర్థ్యాలు చూపడానికి (సిద్ధ)మైన్నట్లు సమాచారం. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ బలం చాటడానికి అలకబూనిన టిడిపి, జనసేన నేతలు అన్ని రకాల ఏర్పాటు చేసుకున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఇక అధికారాన్ని చెలయిస్తున్న నాయకులు మండల కేంద్రాల నుంచి రాష్ట్ర నేతల దాకా పావులు కదుపుతూ ఉండడంతో ఆ పార్టీలోని పలువురు వర్గాలుగా విడిపోయి వర్గ రాజకీయాలకు ఆజ్యం పోస్తున్నారని అభిప్రాయాలు ఉన్నాయి.

## సౌభాగ్యపౌడర్ అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకోబడును


**ఉయ్యాలవాడ, మే 16,ప్రభాతవార్త:** ఉయ్యాలవాడ మండల పరిదిలోని ఉన్న అన్ని గ్రామాల్లోని కిరాణషాపు దుకాణాల్లో సౌభాగ్యపౌడర్ అమ్మితే చట్టపరమైన చర్యలుంటాయని ఎంపీడిఓ ఉమా మహేశ్వర్‌రావు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కువ మంది మహిళల తరచు చిన్న చిన్న గొడవల కారణంగా సౌభాగ్య పౌడర్ ద్వారా తమ విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. అలా జరగకుండా ఉండాలనే ముఖ్య ఉద్దేశంతోనే అన్ని గ్రామాల్లో ఉన్న కిరాణషాపుల్లో సౌభాగ్యపౌండర్ అమ్మరాదనే ఉద్దేశంతో గ్రామాల్లోని కిరాణషాపులకు నోటీసులు ఇవ్వడం జరిగిందని ఎంపీడిఓ ఉమా మహేశ్వర్‌రావు తెలిపారు. ఈనోటీసులను ఎవరైనా ఉల్లంఘించి అమ్మితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో పంచాయితీ సెక్రెటరీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా ప్రారంభమైన గంగాజాతర ఉత్సవాలు

**ఉయ్యాలవాడ, మే 16, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ పాంపల్లె గ్రామంలో వెలసినటువంటి గ్రామదేవత అయిన గంగమ్మతల్లి గుడిని నిరి ్మంచి సరిగ్గా నేటితో మూడు సంవత ్సరాలు పూర్తి అయిందని గ్రామ పెద్దలు తెలిపారు. పాంపల్లె గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లి ఎంతో నిష్టకలిగిన దైవమని భక్తులు నిష్టతో ఉండి భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహిస్తే కోర్కెలు వెంటనే నేరవేరుతాయని గ్రామాన్ని ఎప్పటి నుంచో కాపాడుతున్న గ్రామదేవత అని గ్రామ పెద్దలు తెలిపారు. గంగమ్మ గుడిని నిర్మించి మూడు సంవత్సరాలు పూర్తి అయినందున ఈ జాతర నిర్వహిస్తున్నట్లు వారు అన్నారు. గంగజాతరలో అందరు పాల్గొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈజాతరను కనులవిందుగా జరిపించాలని గ్రామ పెద్దలు కోరారు.

## ఆత్మకూరు డిప్యూటి డైరెక్టర్ కార్యాలయంలో కోడే నాగుపాము హాల్‌చల్

: చాకచక్యంగా పామును పట్టుకున్న ఎఫ్ఎస్ఓ జ్యోతి స్వరూప్
: దాదాపు 2గంటల సేపు కోడే నాగుపాము పట్టుకునేందుకు ప్రయత్నించిన అటవీశాఖ అధికారులు



**ఆత్మకూరు,మే16,ప్రభాతవార్త:** వన్యప్రానుల సంరక్షణ చేస్తూ మూగ జీవాలకు ప్రాణాలు పోసే అటవీశాఖ అధికారులకు శుక్రవారం పట్టణంలోని డిప్యూటి వన్యప్రాణి డివిజన్ డైరెక్టర్ కార్యాలయంలో కోడే నాగుపాము హాల్‌చల్ చేసింది. దాదాపు 2గంటల సేపు పామును ప్రాణాలతో పట్టుకునేందుకు ఎఫ్ఎస్ఓ జ్యోతి స్వరూప్ ప్రత్యేక ప్లాస్టిక్ పైప్పును ఏర్పాటుచేసి ఆ పామును పట్టుకునేందుకు ప్రయత్నాలు కొనసాగించారు. తరుచుగా ఈ కార్యాలయంలో పెద్ద పెద్ద విష స్పరాలు తిరగడం మాములే అని అటవీశాఖ అధికారులు తెలియజేస్తున్నారు. కోడే నాగుపాము రావడంతో అటవీశాఖ అధికారులు చూసేందుకు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఇదే పాము కార్యాలయంలోకి వచ్చి ఆఫిషరుల రూమ్‌లోకి ప్రవేవిస్తే వారి పరిస్థితి ఏ విదంగా ఉంటుందో ఒక్కసారి చూడడండి ఎలాంటి ఇబ్బంది లేకుండా కోడే నాగుపామును పట్టుకునే విదంగా అటవీశాఖ అధికారులు ప్రయత్నాలు ఫలించడం జరిగింది.

## పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడికి ఘనసన్మానం



**కర్నూలు విద్య, మే 16, ప్రభాతవార్త:** ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని రాష్ట్రపూర్వపు ఎస్టీయు ప్రధాన కార్యదర్శి హెచ్ తిమ్మన్న అన్నారు. స్థానిక సలాం ఖాన్‌ఎస్టీయు భవన్ నందు రాష్ట్ర పూర్వపుప్రధాన కార్యదర్శి హెచ్ తిమ్మన్న అధ్యక్షతన కోడుమూరు మండలం మర్యాకు గ్రామం నందు ప్రాధమి పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి 30-04-2025న పదవి విరమణ పొందిన కె నాగేశ్వర్‌రావు ఆత్మీయ సన్మాన అభినందన సభ జరిగింది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ గోకారి, టికె జనార్థన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి వెంకటేశ్వర్లు, బి సుంకన్నలు ముఖ్య అతిథులుగా హాజరయి ప్రసంగించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో కెళ్ళ ఉపాధ్యాయ వృత్తిఎంతో పవిత్రమైందని అటువంటి ఉపాధ్యాయ వృత్తిలో ఉండి పదవి విరమణ చెందడం ఎంతో సంతోషదాకమన్నారు. అనంతరం దంపతులిద్దరిని ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహిత నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందన్నారు. విద్యార్థులు వారి తల్లి దండ్రులతో నిరంతరం సత్సంబంధాలు కలిగి ఉండి విద్యాభివృద్ధికి కృషిచేశామన్నారు. సీనియర్ నాయకులు మహమ్మద్ షఫీ, ప్రసన్న రాజు, రాంమోహన్‌రెడ్డి, నాగేంద్రప్ప, సత్యనారాయణ, కుంపటి నారాయణ, అన్ని మండల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సోదర ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, బంధువులు పాల్గొన్నారు.

## దోమల నియంత్రణతోనే డెంగ్యూ నివారణ..

- డెంగ్యూ నివారణలో ప్రజల భాగస్వామ్యం అవసరం..
- మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్‌కుమార్..




**కోసిగి, మే 16, ప్రభాతవార్త :**
దోమల నియంత్రణ ద్వారానే డెంగ్యూ వ్యాధిని అరికట్టగలుగుతామని, ఇందుకు ప్రజలు కూడ భాగస్వాములు కావాలని కోసిగి ప్రభుత్వ వైద్యశాలమెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్‌కుమార్ అనా ్నరు..శుక్రవారం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా ఆసుపత్రి సిబ్బందితో కలసి ఆయన ర్యాలీని ప్రారంభించారు.. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ మనోజ్ మాట్లాడుతూ డెంగ్యూ వైరస్ వలన వస్తుందని, ఇది మనిషి నుంచి మనిషికి ఏడిస్ ఈజిప్ట్ దోమల ద్వారా సంక్రమిస్తుందని, దీన్నే టైగర్ దోమ అని కూడా పిలుస్తారని తెలిపారు.. ఈ దోమలు ఇంటిలోపల, ఆవరణంలోఉంటాయని, పగటిపూట మాత్రమే ఈ దోమలు కుడుతాయని తెలిపారు.. ఈ దోమలు 400 మీటర్ల కంటే ఎక్కువ దూరం ఎగరలేవని, డెంగ్యూవైరస్‌తో ఇన్ఫెక్షన్ అయిన దోమలోనే కాకుండా దోమ గుడ్లలో కూడా ఈ వైరస్ ఉంటుందన్నారు.. అందుకే త్వరితగతిన ఎక్కువ మందికి ఈ వ్యాధివ్యాపించే అవకాశం ఉంటుందని, ఈ దోమ మంచినీటి నిల్లలో మాత్రమే గుడ్లు పెడుతుందన్నారు.. ఈ వైరస్ వలన ఒకటి కంటే ఎక్కువసార్లు కూడా డెంగ్యూ రావచ్చని, ఈ వ్యాధితో అకస్మికంగా తీవ్రమైన జ్వరం, తలనొప్పి, విపరీతమైన కండరాలు, కీళ్ల నొప్పులు, కళ్లు నొప్పులు, కంటి కదలికతగ్గటం అలాగే ఒక్కోసారి శరీరంలో ఎర్రటి దద్దర్లు, చిగుళ్ల నుండి రక్తస్రావం, అధిక దాహం, నోరు ఎండిపోవడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు..వీటికి సంబందించి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఎన్ఎస్-1 రాపిడ్ కిట్లు అందుబాటులో ఉన్నాయని, అదేవిధంగా డెంగ్యూని నిర్థారించేపరీక్షలు ఆదోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నాయని వివరించారు.. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారిణి ఈశ్వరమ్మ, ఎంపిహెచ్ ఈవోశ్రీనివాసులు, ఆరోగ్య పర్యవేక్షకులు, కార్యకర్తలు,, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొనా ్నరు..

## పరిసరాల పరిశుభ్రతతో డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చు

- ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలి
- వైద్యాధికారులు విజయభాస్కర్‌రావు, అరుణజ్యోతి



**దేవనకొండ, మే16, ప్రభాతవార్త;** పరిసరాల పరిశుభ్రతతోనే డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చని వైద్యాధికారులు విజయభాస్కర్‌రావు, అరుణజ్యోతి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆరోగ్యకరమైన జీవన విధానంతో డెంగ్యూ వ్యాధిని అరికట్టుట అనే నినాదంతో పాజిటివ్ కేసు వచ్చిన దేవనకొండ సచివాలయం-1 ప్రాంతంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధికారక ఈడీస్ దోమ పగటిపూట కుట్టడం ద్వారా ఈ వ్యాధి సోకుతుందన్నారు. ఈ వ్యాధికారక దోమ నీటిలో వృద్ధి చెందుతుందని, పరిసరాల పరిశుభ్రత పాటించడం, నీరు నిల్వ ఉండకుండా చూడడం, దోమకాటుకు గురికాకుండా రాత్రివేళల్లో దోమతెరలను వాడాలన్నారు. గ్రామాల్లో వైద్యశిబిరాలను ఏర్పాటు చేసి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి చికిత్సలు అందిస్తామన్నారు. డెంగ్యూకు గురైన వారికి తలనొప్పి, తీవ్రమైన జ్వరం, విపరీతమైన కండరాలు, కీళ్లనొప్పులు, కళ్లు నొప్పులు, కంటి కదలిక తగ్గడం, నొప్పి ఒక్కొక్కసారి శరీరంలో ఎర్రటి దద్దుర్లు ఏర్పడతాయన్నారు. చిగుళ్ల నుంచి రక్తస్రావం, అధిక దాహం, నోరు ఎండిపోవడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ భాగ్యలక్ష్మి, సబ్ యూనిట్ అధికారి సాయిబాబా, సూపర్‌వైజర్‌లు హనుమంతమ్మ, మద్దిలేటి, శ్రీధర్, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## కొలను భారతిలో ప్రత్యేక పూజలు



**కొత్తపల్లె, మే 16, ప్రభాతవార్త:** కొలనుభారతి క్షేత్రంలో మూల నక్షత్రం సందర ్భంగా శుక్రవారం ఆలయ అర్చకులు శ్రీనివాసశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా అమ్మవారికి చారు గోషిని నది జలాలతో అభిషేకం, కుంకుమార్చన, పుష్పార్చన, నిర్వహించి లోక కళ్యాణం కోసం ప్రత్యే ్యక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని కాయకర్పూరం సమర్పించి సప్త శివాలయాలను దర్శించుకున్నారు. అనంతరం ఆయన అర్చకుల సమక్షంలో చిన్నారులకు వారి తల్లిదండ్రులు ఆలయ అర్చకుల ఆధ్వర ్యంలో 25 మంది చిన్నారులకు బీజాక్షరాలతో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.

## కౌలు సాగుచేసే ప్రతి రైతు విధిగా కౌలుకార్డు పొందాలి

- ఏఓ హేమసుందర్‌రెడ్డి

**గడివేముల, మే16, ప్రభాతవార్త;** కౌలు సాగుచేసే ప్రతిరైతు విధిగా కౌలు కార్డు పొందాలని మండల వ్యవసాయాధికారి (ఏఓ) హేమసుందర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మండలంలోని తిరుపాడు, గడిగరేవుల, చిందుకూరు గ్రామాల్లో పంటసాగు హక్కు పత్రాల విధి విధానాలపై శుక్రవారం స్థానిక కార్యాలయంలో రైతులకు తెలియజేశారు. ఇందులో ముఖ్యంగా యజమాని మరియు సాగుదారుడు ఇద్దరూ తమ ఆధార్‌కార్డు, పాసు పుస్తకం, వన్‌బీ, బ్యాంకు ఖాతా బుక్ తెచ్చి వ్యవసాయ మరియు రెవెన్యూశాఖ సిబ్బందిని సంప్రదించి వారి సమక్షంలో సంతకాలు చేసి ఓసీ కానీ, ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీ గల కౌలు రైతులు పీఎం కిసాన్ రూ.6 వేలు, అన్నదాత సుఖీభవ రూ.14 వేలు ఒక సంవత్సరానికి రూ.20 వేలు ఒక రైతుకు మూడు విడతలుగా పొందేందుకు అర్హులవుతారన్నారు. వీటి జారీ వల్ల పంట ధాన్యం కొనుగోలు, పంటలబీమా, పంట నష్టం, యాంత్రీకరణకు ఉపయోగ పడతాయన్నారు. కౌలు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



## వృద్ధుడు ఆత్మహత్య..



**కడదొడ్డి(కోసిగి), మే 16, ప్రభాతవార్త**
మండల పరిధిలోని కడదొడ్డి గ్రామానికి చెందిన ఆదెప్ప(65) అనే వృద్ధుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు..గ్రామానికి చెందిన మృతుడు ఆదెప్పగత కొంత కాలంగా మతిస్థిమితం సరిగా లేక ఎక్కడంటే అక్కడ తిరిగే వాడని గ్రామస్తులు తెలుపుతున్నారు.. అయితే ఈ వృద్ధుడు మద్యానికి బాని సైతిక్కతిక్కగా ప్రవర్తించేవాడని తెలుపుతు న్నారు.. కాగా శుక్రవారం ఉదయం గ్రామంలోని ఒ చెటు ్టకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబీకులు తెలుపుతునా ్నరు.. మృతుడు ఆదెప్పకు భార్య యల్లమ్మ, ఒక మగపిల్ల ఇద్దరు ఆడపిల్లలున్నట్లు గ్రామస్తులు తెలిపారు.. భార్య యల్లమ్మ ఇచ్చిన ఫిర్యాదుమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆదోని ప్రభుత్వాసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున ్నట్లు తెలిపారు..

## రైతుల పౌరుషానికి చిహ్నాలు వృషభరాజుల పోటీలు



**కోవెలకుంట్ల, మే 16,ప్రభాతవార్త**
రైతుల పౌరుషానికి వృషభరాజుల పోటీలు చిహ్నాలని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బిసిజనార్దనరెడ్డి సోదరులు బిసి రామనాదరెడ్డి అన్నారు. కోవెలకుంట్లలో శ్రీపాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారము ఉదయంనుండి సాయంత్రము వరకు వృషభరాజుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను బిసి రామనాదరెడ్డి లాంచనంగా ప్రారంబించారు. ఈసందర్మముగా అయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రైతుల పౌరుషానికి వృషభరాజులు చిహ ్నలుగా ఉంటాయని చెప్పారు. ఈ పోటీల్లో మొత ్తం 11 ఎడ్ల జతలు



పాల్గొన్నాయని చెప్పారు. విజేతలు 9మందికి బహుమతులతో పాటు పోటీల్లో పాల్గొన్న మిగతా రెండు జతలకు కన్సిలేషన్ బహుమతులు అందించడము జరుతుందని చెప్పారు. అందులో బాగంగా రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి అందించిన మొదటి బహుమతి రూ 110000లను అర్‌కె బుల్స్ వేటపాలెం గ్రామానిక చెందిన వృషభరాజులు దక్కించుకున్నాయి. రెండవ బహుమతిని కోవెలకుంట్ల పట్టణానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి కాకిరమేష్ అందించిన రూ 90000 వేలను విజేతలకు బనగానపల్లె మార్కెట్ యార్డు చైర్మన్ కాటిరెడ్డి మల్లికార్జునరెడ్డి మాజీసింగిల విండో అద్యక్షులు పోట్టిపాటి సుబ్బారెడ్డి రైతు నాయకులు అరికట్ల శివారెడ్డి,లు అందించారు.అలాగే మూడవ బహుమతి70000లు,నాల్గవ బహుతి 50000. ఐదవ బహుమతి40000, అరవబహుమతి 30000, ఏడవ బహుమతి 20000లను, 8వ బహుమతిని రూ 15000లను 9వ బహుమతి రూ 10000ను విజేతలకు అందించారు. ఈకార్యక్రమంలో బివిప్రసాదరెడ్డి,పొనుగొండ రాజశేఖరు, మురళీ, లక్ష్మినాగేంద్రకుమారు, దర్మకర్త గుండయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

- తలసేమియా బాధితులకు అండగా ఉందాం
- పిలుపునిచ్చిన ఆర్గనైజర్లు, వైద్యులు




**దేవనకొండ, మే16, ప్రభాతవార్త;** రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని, తలసేమియా బాధితులకు అండగా ఉందామని ఆర్గనైజర్లు వీరేష్, జగదీష్, చిదంబరంగౌడ్, సాయి, డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, రాంబాబు, సురేష్, ప్రతాప్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ జన్మదినం సందర్భంగా తలసేమియా పిల్లల కోసం ఏఆర్‌డీ ఆధ్వర్యంలో దేవనకొండలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు 161 మందికి పైగా యువకులు రక్తదానం చేసినట్లు చెప్పారు. ప్రతి 21 రోజులకు రక్తమార్పిడి చేయించుకునే తలసేమియా పిల్లల కోసం మనం ఉన్నామంటూ చేస్తున్న మహాయజ్ఞం ఈ రక్తదాన శిబిరం అని చెప్పారు. ప్రతిఒక్కరూ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి తలసేమియా బాధితులకు అండగా నిలవాలన్నారు.

## సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ చక్కని మార్గం



**ఆలూరు,మే 16,ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం అత్యంతత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రీవెన్స్ సమస్యల పరిష్కారానికి చక్కని మార్గమని ప్రజలు తీనిని సద్వినియోగం చేసుకోవాలని టిడిపి యువ నాయకుడు గిరి మల్లేష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ఆలూరు క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన ముఖ అతిథిగా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఆన ప్రజల నుడి వచిఇ్చన వినతులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతు కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిఇష్కార వేదిక కార్యక్రమంతో ఇప్పటికే నియోజకవర్గంలోని ఎన్నో సమస్యలు పరిష్కాంచే దిశగా అడుగులు వేసిందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు కెఎస్ఎస్ గ్రూపు తయారు చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుండిఇ వచ్చి కన్వీనర్లు, ఇంచార్జీలు, బూత్ కన్వీనర్లు,ఊనిట్ ఇంచార్జీలు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల క్యాంటిన్ తమకు అప్పగించాలి

**కర్నూలు హాస్పిట్, మే 16, ప్రభాతవార్త:** మెడికల్ కళాశాల క్యాంటిన్ తమకు అప్పగించాలని కోరిన ఏపీజీడిఏ. పూర్తి వివరాలు అందజేయాలని నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టినరసమ్మ. కర్నూలు మెడికల్ కళాశాల క్యాంటిన్వ్యవహారంపై శుక్రారం కళాశాలలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో క్యాంటీన్ లీజు అయిదు సంవత్సరాలు దాటి చాలకాలం అయిపోయిందని కావునా క్యాంటీన్ను తమకు అప్పగించాలని ఏపీ జిడిఏ నాయకులు ప్రిన్సిపాల్ను కోరారు. సమావేశంలో వివిధ విభాగాల అధిపతులు మాట్లాడుతూ కళాశాల క్యాంటీన్ అందరికి



అవసరమైందని ఇప్పటికే ఎంతో ఇబ ్బంది పడుతున్నారని ఈ వివాదన్ని త్వరగా ముగిస్తే మంచిదని కోరారు. ఈవిషయంపై ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కా ్యంటిన్ వ్యవహారం ఏపీజిడిఏకు క్యాంటీన్ నిర్వహకులకు మధ్య జరిగిన ఒప్పందం అని పూర్తి వివరాల కాపీని అందజేయాలని సమస్యల విషయంలో ఇప్పటికే కోర్టుపరిధికి వెళ్లినందున పాత కొత్త సభ్యులందరు వారే అందరు కలిసి కూర్చొనిమాట్లాడుకుంటు సమస్యను పరిష్కరించుకుంటే మంచిదని అడిషనల్ డైరెక్టర్ అఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, మెడికల్ కళాశాల డాక్టర్ కె చిట్టి నరసమ్మ అన్నారు. క్యాంటిన్ విషయంలో అందరు సభ్యులు కోరిన విధంగా క్యాంటిన్ త్వరగా ఓపెన్చేసేందుకు స్టాప్ కౌన్సిల్ సభ్యుల కొరిక మేరకు అందుబాటులో ఉన్న అన్నివివరాలతో జిల్లా కలెక్టర్కు డిఎంఈకి నివేదిక సమర్పిస్తామని తదుపరి వారి అదేశాల మేరకు క్యాంటిన్ సమస్యను పరిష్కరించేందుకు కృసిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జనరల్ అసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరు ౣ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సాయి సుధీర్, డా.విజయానంద్ బాబు, హెచ్ఓడిలు సుధాకుమారి, అమీరున్నిసా బేగం, ఏపీజిడిప డా.బ్రహ్మజీ మాస్టర్ నాయకులు ధామమ్ శ్రీనివాసులు, డా.సోమప్ప, డా.రామకృష్ణ నాయక్, రాం శివ నాయక్, డా.మాధవి శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మంత్రిని పదివి నుంచి తొలగించాలి

**హోళగుంద,మే16,ప్రభాతవార్త** బిజెపి మంత్రిని మంత్రి పదవి నుంచి తొలగించాలని హోళగుంద మండల కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఏం అమానుల్లా డిమాండ్ చేశారు ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ బిజెపి వైఖరి పై తీర్వస్థాయిలో విరుచుకోపడ్డ కాంగ్రెస్ నే త ఆపరేషన్ సింధూర్ ఎంతో కీలకంగా వ్యవహరించిన మన భారతదేశ ముద్దుబిడ్డ కల్నల్ సోఫియా ఖురేషి నీ ఉద్దేశించి బిజెపి ఎంపీ కున్వర్ విజయ్ షా చేసిన మతపరమైన లైంగిక వివక్ష పూరిత వ్యాఖ్యలు అత్యంత అవమానకరమని కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఎం అమనుల్లా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు కేవలం ఆయన నోరు జారిన మాటలు



కావని బిజెపి మనస్తత్వంలో పేరుకుపోయిన కుళ్ళుకు ఇది స్పష్టమైన నిదర్శనం అని ఆయన అభిప్రాయపడ్డారు మహిళా ఆర్మీ అధికారిని బీజేపీ ఎంపీ చేసిన వ్యాఖ్యలు సమాజంలో తీర్వ చర్చ నీ అంశంగా మారిన నేపథ్యంలో బీజేపీ ఎంపీ కున్వర్ విజయ్ షా కల్నల్ సోఫియా ఖురేషిపై చేసిన మతతత్వ లైంగిక అత్యంత బాధాకరమైన విషయమని ఆయన అభిప్రాయపడ్డారు మోదీ అండ్ కో గొప్పగా చెప్పుకొనే భారతదేశం ఇదేనా ఆయన ప్రశ్నించారు. మహిళా అధికారిని ఇంత నీచమైన భాషలో అవమానించడం నవభారతం అని ప్రశ్నించారు ఇది విడిగా జరిగిన సంఘటన కాదని బిజెపి మోలిక సిద్ధాంతమే మతపరమైన ధ్రువీకరణ పై ఆధారపడి ఉందని ఆయన ఆరోపించారు భిన్నత్వంలో ఏకత్వం ఉన్నా మన భారతదేశంలో బిజెపి కేవలం ఓట్ల కోసం హిందూ ముస్లిం అని వేరు చేసి గెలవడానికి ప్రయత్నం చేస్తుందని అది తప్ప ఇంకొకటి అభివృద్ధి పనులు ఇంతవరకు దేశానికి వెన్నుపోటు లాంటి రైతు రైతులకు గిట్టుబాటు ధర లేక అనేక ఇబ్బందులు పడుతుంటే వారికి పట్టించుకోకుండా కేవలం కులతంత్రం పై పని చేస్తుంది ఈ బిజెపి ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే రైతులకు రుణమాఫీ అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని అమానుల్లా తెలపడం జరిగింది మన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న మన తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రైతులకు రెండు లక్షలు మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి మాత్రమే తగ్గుతుందని గర్వంగా చెప్పడం జరుగుతుంది అదే కాకుండా ప్రతి పేదలకు 6 కేజీ సన్న బియ్యం కూడా ఇవ్వడం ఈ భారతదేశంలోనే కాకుండా ఇతర దేశాల్లో చేయని పని మన కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించిన ఘనత మన కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సాధ్యమని ఈ సభాముఖంగా గర్వంగా చెప్పుతున్నాను అందువలన రాబోయే ఎన్నికల్లో అందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ నీ ప్రధాని చేయడం మన అందరి బాధ్యత ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొనడం జరిగింది

## పగిడ్యాలలో 500మీటర్ల జాతీయ జెండాతో తిరంగా ర్యాలీ

**: భారతదేశ ఐక్యతకు నిదర్శనమనీ చాటిచెప్పిన జనసందోహం**
**: పగిడ్యాలలో జైజవాన్ నినాదాలతో మారుమ్రోగిన పురవీదులు**



**పగిడ్యాల, మే 16,ప్రభాతవార్త**



తిరంగా ర్యాలీ పాకిస్తాన్ పై విజయానికి చిహ్నంగా భారతదేశ ఐక్యతను, సార్వభౌమధికారము కీర్తిస్తూ వీరజవాన్ల త్యాగనిరతిని కీర్తిస్తూ దేశ సంరక్షణ కోసం ప్రాణాలర్పించిన వీరజవాన్లకు అశ్రునివాళిని అర్పిస్తూ మరోకసారి మనదేశం వైపు కనెత్తిచూడ కుండా త్రిదళాలు శక్తిసామర్థ్యలను ప్రశంసిస్తూ శుక్రవారం మండల కేంద్రమైన పగిడ్యాలలో 500మీటర్ల పొడవైన జాతీయ జెండాతో తిరంగా ర్యాలీలో భారతదేశ ఐక్యతకు నిదర్శనమనీ కులమతాలకు అతీతంగా రాజకీయ పార్టీలకు అతీతంగా జనసందోహం జై జవాన్ భారత్మాతాకు జై అంటూ నినాదాలతో పురవీదులు మారు మ్రోగాయి. తిరంగా ర్యాలీని ఎంఎల్ఏ గిత్త జయజూర్య ఎంపిడిఓ కార్యాలయం వద్ద ప్రారంభించారు. నేను భారతీయుడను దేశరక్షణకు నావంతుపాత్రను పోషిస్తానంటూ ప్రతినభూనారు. భారత్ మాతాకు జై వీరజవాన్లకు జోహార్లూ అంటూ జాతీయజెండాతో పురవీదులగుండా భారీ తిరంగా ర్యాలీ నిర్వహిం చారు. దేశ ప్రదానమంత్రి నరేంద్రమోడీ రాజనీతిజ్ఞత, చాణ్య రాజకీయ చతురత ముందుచూపుతో దేశప్రతిష్టను కాపాడకలిగారనీ, ఆత్మస్తైర్యంకలిన నాయకుడనీ పలువురు దేశప్రధానమ ంత్రి నరేంద్రమోడిని ప్రశంసించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ సుమిత్రమ్మ, సిడిపిఓ కోటేశ్వరమ్మ, పంచాయతీరాజ్ డీఈ ధనిబాబు, ఎంఈఓ -1 పి.సుభాన్, ఎంఈఓ -2 మురళీమోహన్రెడ్డి, ట్రాన్స్కో ఎఈ క్రాంతికుమార్, డిప్యూటీ తహాశీల్దార్ మదు, ఎపిఎం కళావతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ శేషమ్మ, టిడిపి నాయకులు పుల్యాల రాజశేఖరెడ్డి, బొగ్గుల దామోదరెడ్డి, పుల్యాల వాసురెడ్డి,ఓగిలి శ్రీనివాసులు, డాక్టర్ నాగశేషులు, తెలుగు వెంకటేశ్వర్లు , బిజెపి నాయకులు చల్లా దామోదరెడ్డి, అధికారులు అనధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## కురువలకు ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటుచేసి రూ.1000కోట్ల నిధులు ఇవ్వాలి

**- కురువసంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిసెశివన్న**

**కల్లూరు, మే 16, ప్రభాతవార్త**



గొర్రెల పెంపకమే ప్రధాన వృత్తిగా జీవనం సాగిస్తున్న కురువలకు ముఖ్యమంత్రి ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటుచేసి రూ.1000కోట్ల నిధులు మంజూరు చేయాలని కురువసంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిసెశివన్న, కర్నూలు జిల్లా కురువసంఘం ప్రధాన కార్యదర్శి శివన్నలు కోరారు. వారు శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో 35లక్షల మంది ఓటర్లు ఉన్నప్పటికి రాజకీయ ప్రాధాన్యత లేదన్నారు. గొర్రెల కాపరులు గొర్రెలు మేపుకు నేందుకు నేటికి కూడ కట్టుబాట్లు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని భరించలేక పోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు.పెత్తందారులు, అధికారులు కురువలపై పెత్తనం చెలాయిస్తూ అంటరాని వారుగా చూస్తున్నారన్నారు. గొర్రెలు, మేకలు వందశాతం సబ్సిడీపై(పిఎంఆర్వై) ఇవ్వాలన్నారు. ప్రతి గ్రామంలో గొర్రెలు మేపేందుకు భూమి కేటాయించాలన్నారు. ఉచితంగా బీమా సౌకర్యం కల్పించాలన్నారు. కులసర్టిఫికెట్ల జారీలో ఎలాంటి సౌలభ్యం లేదన్నారు. వానా కాలంలో గొర్రెలు ఉంచుకునేందుకు షెడ్లను 90శాతం సబ్సిడీతో మంజూరుచేయాలన్నారు. ప్రతి గొర్రెల కాపరికి ఇల్లు మంజూరు చేయాలన్నారు. గొర్రెలు, మేకల కాపలాదారులకు దొంగలబారినుంచి కాపాడుకునేందుకు ఆయుధాల లైసెన్సు మంజూరు చేయాలని కోరారు. ఉన్ని పరిశ్రమకు ప్రభుత్వం హబ్ ఏర్పాటుచేయాలన్నారు. ఇటీవల కాలంలో గొర్రెల దొంగతనాలు పెరుగుతున్నప్పటికి పోలీసులు కొన్ని ప్రాంతాల్లో కేసులు నమోదు చేయడం లేదన్నారు. కేసులు నమోదు చేసిన చోట పట్టించుకోవడం లేదన్నారు. కురువ విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేక హాస్టళ్లు ఏర్పాటుచేయాలన్నారను. ప్రమాదబీమా పథకం క్రింద గొర్రెలకాపరులకు రూ.10లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలన్నారు. కురువలకు రాజకీయప్రాధాన్యత కల్పించాలని వారు కోరారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విజయవంతంగా ముగిసిన మెగాజాబ్మేళా

**నంద్యాల,మే 16, ప్రభాతవార్త ప్రతినిధి**



నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణంలో శుక్రవారం జాన్స ్న ్గ్రూప్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్మేళా విజయవంతమైంది. దిశా డాన్బోస్కో వారి సహకారంతో నిర్వహించిన జాబ్మేళాను జాన్సన్గ్రూప్ ప్రతినిధి జాన్ దేవదాస్ పర్యవేక్షణలో నిర్వహించగా సుమారు 1500మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఇఎస్సి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసప్రసాద్, ఫాదర్ జార్జి, ఫాదర్ రాజీవ్, దిశా డాన్ బోస్కో రాయలసీమ ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రతిభ కలిగిన నిరుద్యోగ యువతీ యువకులను ఎంపికచేసి వారికి నియామక పత్రాలను అందజేశారు. జాబ్మేళాలో బ్యాంకింగ్ రంగం, ఫార్మాకంపెనీ, అగ్రిటెక్ విభాగంలో కార్పొరేట్ కంపెనీకి చెందిన ప్రతినిధులు పాల్గొని నిరుద్యోగ యువతను ఎంపిక చేశారు.

## వైభవంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ

**శ్రీశైలంప్రాజెక్టు,మే16,ప్రభాతవార్త**

లోక కల్యాణం కోసం శుక్రవారంనాడు సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి,మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.కాగా లక్షకుంకుమార్చన తరువాత ఈ ఊయలసేవ జరిపించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకలా ్యణాన్నికాంక్షిసూ్త అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతిపూజ జరిపించబడింది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది.తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడింది.ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ,పుష్పార్చనలు జరిపించబడ్డాయి.

## శ్రీశైలక్షేత్ర గ్రామదేవతకు విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,మే16,ప్రభాతవార్త**

లోక కల్యాణం కోసం శ్రీశైల క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి శుక్రవారంనాడు ఉదయం అభిషేకం,విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేష పూజ జరిపించబడింది.ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మ వారికి అభిషేకం,విశేష అర్చనలు,పుష్పాలంకరణ,కుంకుమార్చనలు జరిపించబడా ్డయి.కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం,ప్రదాన ఆలయానికి ఎదురుగాగల రహదారిని చివరలో కుడివైపు ఉత్తరముఖంగా ఉంది.చతుర్భుజాలు కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి,సర్పంలో చుట్టబడిన ధమురుకం ఉండగా,ఎడమవైపున పానపాత్ర,త్రిశూలం ఉన్నాయి.కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠా భరణాలను కలిగి ఉంటుంది.కాగా కార్యక్రమం నిర్విఘ ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజ జరిపించబడింది.ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గందోదకం, పుష్పోదకం,విశేషఅబిషేకం అర్చనను నిర్వహించబడ్డాయి.

## నాగులవరంలో రీసర్వేను పరిశీలించిన అధికారులు



**రుద్రవరం, మే 16, ప్రభాతవార్త**

మండలంలోని ఆర్.నాగులవరం గ్రామంలో కొనసాగుతున్న రీసర్వే పనులను శుక్రవారం అధికారులు పరిశీలించారు. రైతులు రీసర్వేకు సహకరించి హద్దులు చూపించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఐఓఎస్ వెంకటచెన్నయ్య, ఐఓఎస్ శ్రీరామ్మోహన్, విఆఆర్ఓ నరసింహం, పుల్లయ్య, రవీంద్ర విలేజ్ సర్వేయరు , విఆర్ఏలు పాల్గొన్నారు.

## ఉపాధి సమస్యల పరిష్కారం కోసం పోరాటానికి సిద్ధం కావాలి

**నందికొట్కూరు,మే 16,ప్రభాతవార్త:**




ఉపాధి హామీ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ క్షుడు ఎం.నాగేశ్వరావు పిలుపు నిచ్చారు. శుక్రవారం స్తానిక మండల పరిషత్ కార్యాలయం నందు మండల ఉపాధి మేటీల సమావేశం టి.కష్ణుడు అధ్యతన నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ఉపాది హామీ చట్టానిన సమర్థవంతంగా అమలు జరుపుకునేదుకు ఉపాధి కూలీలు, మేటీలు, రాజకీయ పార్టీలకు, కులమతాలకు అతీతంగా ఐక్యంగా ఉద్యమించాలని ఆయన కోరారు. ఉపాధి మేటీలకు గుర్తింపు కార్డులు ఇచ్చి వారికి గౌరవ వేతనం ఇవ్వాలని, సెల్ఫోన్, సైకిల్, మెడికల్ కిట్లు. టేపు,పెన్ను ఇవ్వాలని అలాగే పనుల వద్ద కనీస వసతులు, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 20న నందికొట్కూరు పట్టణంలో జరిగే ర్యాలీ, సభను జయప్రదం చేయాలని తెలిపారు.అనంతరం సిఐటియూ జిల్లా నాయకులు గోపాలకృష్ణ, రైతు సంఘం జిల్లా నాయకులు బెస్తరాజు మాట్లాడుతు ఉపాది మేటీలు, ఉపాధి కూలీల సమస్యల పరిష్కారం కోసం చేసే పోరాటాలకు ఇంధోళనకు తమమ మద్దతు ఉంటుందని తెలిపారు. అనంతరం ఉపాధి మేటీల నూతన మండల కమిటీ 15 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఘనంగా మైలరథోత్సవము

**-గుడికి చేరుకున్న రథం**

**కోవెలకుంట్ల, మే 16,ప్రభాతవార్త :**



పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ నెల 7వ తేది నుండి 16వ తేది వరకు శ్రీపాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలు దర ్మకర్త గుద్దేటి చిన్నవెంకటసుబ్బారెడ్డి నేతృత్వంలో నిర్వహించారు. అందులో బాగంగా శుక్రవారము మైల రథోత్స వము నిర్వహించారు. స్థానిక గాంది సెంటరు నుండి రథము భక్తులు లాగుతూ స్వామిఅలయం వద్దకు చేర్చారు. ఈసందర్భముగా భక్తులు ఏడాదికి చివరి సారిగా శ్రీపాండురంగ స్వామిని దర్శించు కున్నారు. పెద్ద సంఖ్యలో మహిళలు స్వామికి మొక్కుతీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో వైస్ దర ్మకర్త కచిమద్దెల లక్ష్మినాగేంద్రకుమారు. పెను గొండ రాజశేఖరు, కరిమద్దెల మురళీ తదితరులు పాల్గొన్నారు

## భారీగా జాతీయ డెంగు దినోత్సవం ర్యాలీ




**నంద్యాల హాస్పటల్,మే 16,ప్రభాతవార్త:**

జాతీయ డెంగు దినోత్సవము సంధర్భంగా జిల్లా వైద్యాధికారి డా.ఆర్.వెంకటరమణ మరియు జిల్లా మలేరియా అధికారి వి.కామేశ్వర్రావు ఆధ్వర్యంలో భారీగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం డియంహెచ్ఓ కార్యాలయం నుండి ర్యాలీ ప్రారంభమై సాయిబాబ నగర్,ఆర్ట్స్ వరకు జరిగింది. మూడు పద్దతులు పాటించడి -డెంగును ఓడించండి, పరిశీలించండి-శుభ్రం చేయండి-మూతలు పెట్టండి అనే నినాదాలతో ర్యాలీ సాగింది. డెంగు వ్యాధి మంచినీటిలో పెరిగే ఏడీస్ ఈజిప్ట్ దోమ కాటు వల్ల వస్తుందని, ఈ దోమ ముఖ్యంగా పగటిపూట కుడుతుందని, దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని వారు తెలిపారు. ఇండ్లలో రాత్రుళ్ళు వేపాకు పొగ వేసుకోవాలని, దోమ ఇన్నదే కాని దాని వలన వచ్చే అనర్థాలు అధికమన్నారు. కావున ప్రతి పరిశుభ్రత పాటించాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటిచి డెంగు దోమ ఉత ్పత్తిని అరికట్టడంలో భాగస్వాములు కావాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రోగాం అధికారులు డా.సుదర్శన్బాబు, డా..అంకిరెడ్డి, డా.కాంతారావు నాయక్, ఏఎంఓ ఇన్చార్జ్ రామ విజయరెడ్డి, నంద్యాల సబ్ యూనిట్ అధికారిఇ డి.వెంకటేశ్వర్రెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో డెంగ్యూ దూరం

**-రుద్రవరం వైద్యాధికారిణి శ్రావణి**




**రుద్రవరం, మే 16, ప్రభాతవార్త :** పరిసరాల పరిశుభ్రతతో డెంగ్యూ, మలేరియా వంటి వాటిని దూరం చేయవచ్చునని రుద్రవరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి డా.శ్రావణి సూచించారు. ప్రపంచ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండలకేంద్రమైన రుద్రవరంలో వైద్యాధికారిణి శ్రావణి,సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలు ఇంటి పరిసర ప్రాంతాల్లో మురికికుంటల్లో నీరు నిల్వ లేకుండ చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటిలో వంటపాత్రలపై, నీటతొట్లపై, డ్రమ్ములపై, దోమలు వాలకుండ ఉండాలంటే మూతలు ఏర్పాటుచేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు ఆహారం తీసుకునే ముందు చేతులు శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలన్నారు. ఎవరికైనా చలి, జ్వరం, తలనొప్పి వస్తే వెంటనే ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి వచ్చి రక్తపరీక్షలు చేయించుకుని వైద్యసేవలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఓ బాబు, ఫార్మసిస్ట్ మహేశ్వరి, ఎఎన్ఎంలు, ఆశవర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భూముల రీ సర్వే గ్రౌండ్ ట్రూతింగ్ను తనిఖీ చేసిన అధికారి



**జూపాడుబంగ్లా,మే 16,ప్రభాతవార్త:** ఈ నెల 8వ తేదీ నుండి మండలంలో జరుగుతున్న భూముల రీ సర్వే గ్రౌండ్ ట్రూతింగ్ను శుక్రవారం మండ్లెం గ్రామంలోని బ్లాక్ నెం. 1, సర్వే నెంబర్ 518 భూమి దగ్గర జరుగుతున్న సర్వేను నంద్యాల ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే టీ.యం.యం.కృష్ణకుమార్ తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామ సర్వే టీం కచ్చితంగా ఎఫ్ఎంబి గ్రామ అడంగల్, 45 కాలమ్స్ స్టేట్ మెంట్ మరియు రైతుల వివరములు గల రిజిష్టర్ తీసుకొని ప్రతి రోజు సర్వే కొరకు హాజరు కావాలని తెలిపారు. సర్వే జరిగిన పిదప రైతుల భూమి యొక్క అనుభవ విసీత్తీర్ణములు రైతులకు అక్కడే తెలియజేయాలని, ఎక్కువ తక్కువ విస్తీర్ణలు వచ్చినప్పుడు వారి హాక్కు పత్రాలను పరిశీలించాలని, విస్తీర్ణంలో తేడాలు వచ్చినప్పుడు రైతులు సంతృప్తి చెందక పోతే మొబైల్ మేజిస్ట్రేట్కు అప్పీలు చేసుకోవచ్చునని తెలిపారు.ప్రతిరోజు 35 ఎకరాలు ఖచ్చితంగా సర్వే చేయాలని సపర్వే బృందాన్ని ఆయన ఆదేశించారు. మండలంలో మొత్తం ఏడు టీముల ద్వారా భూములను రీ సర్వే జరుగుతున్నందున ప్రతి టీం 35 ఎకరాలు గ్రౌండ్ ట్రూతింగ్ చేసి జూన్ 6వ తేదీకి పూర్తి చేయాలని ఆయన తెలిపారు. రైతులకు వారం రోజుల ముందే నోటీసులు పంపిణి ఏయాలని, రైతులు సర్వే కొరకు భూమి మీదికి హాజర్ అయ్యేలా చూడాలని, హాజరైన రైతుల సంతకాలు తీసుకోవాలన్నారు. అనంతరం రీ సర్వే బృందాల అన్నింటిని కలిపి మండ్లెం సచివాలయంలో నందు సమావేశం ఏర్పాటు చేసి వీఆర్వోలకు, గ్రామ సర్వేయర్లకు తగు సలహాలు, సూచనలు ఇస్తూ ప్రభుత్వ నిభంధనలు మార్గదర్శకాల ప్రకారం ఖచ్చితత్వంతో పని చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటి తహాసిల్దార్ జి.నాగన ్న, మండల సర్వేయర్ డి.అతీఫ్, గ్రామ రెవెన్యూ అధికారులు ఈశ్వరయ్య, బాలకృష్ణ, ప్రవణ్, గ్రామ సర్వేయర్లు, రెవెన్యూ సహాయకులు తదితరులు పాల్గొన్నారు..

## విద్యుత్ ఘాతంతో గేదె మృతి

**పాములపాడు (రూరల్), మే 15, ప్రభాతవార్తః**

మండలం, రుద్రవరం గ్రామానికి చెందిన జె శ్రీనివాసులు పాడిగేదె విద్యుత్ ఘాతానికి గురై మృతిచెందింది. స్థానికుల వివరాల మేరకు విద్యుత్ తీగలు గత కొంతకాలంగా కిందపడినప్పటికి విద్యుత్ అధికారులు పట్టించుకోలేదని వారి నిర్లక్ష్యం వల్లే పాడిగేదె మృతి చెందిన గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీనివాసులుకు దాదాపు రూ.70 వేలునష్టం వచ్చిందన్నారు. నెల క్రితంలో కూడ ప్రమాదాలు జరిగాయని విద్యుత్ అధికారులపై గ్రామ ప్రజలు అగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పటికైన విద్యుత్ అధికారులు తీగలు కిందవేలాడకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మూతబడ్డ కెసికెనాల్ తూము తెరిపించాలి - సిపిఐ



**పగిడ్యాల, మే 16,ప్రభాతవార్త**

నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం పడమర ప్రాతకోటలోని కెసికెనాల్ అధునీకరణలోభాగంగా మూతపడ్డా 7ఆర్ తూమును తెరిపించి రైతులకు సాగునీరు అందించాలనీ సిపిఐ నందికొట్కూరు కార్యదర్శి ఎం.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కారవేదికలో ఎంఎల్ఏ గిత్త జయసూర్యకు రైతులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రాతకోటలో కెసి కెనాల్ ప్రక్కన నాన్ ఆయకట్టు పొలం 370 ఎకరాలు వుందనీ, ఆ పొలానికి 7ఆర్ తూము ద్వారా సాగునీరు అందుతుందనీతెలిపారు. కానీ 2004లో కెసికెనాల్ ఆదునీకరణలో భాగంగా తూములు అధికారులు మూసివేయడం వల్ల రైతులకు సాగునీరు అందటం లేదనీ, వేసుకున్న పంటకు సరైన దిగుబడి లేక నష్టపోతున్నారనీ ఎక్కువ శాతం పేద రైతులను దృష్టిలోవుంచుకుని 7ఆర్ తూము ద్వారా రైతులకు సాగునీరు అందించాలనీ డిమాండ్ చేశారు. ఎంఎల్ఏ గిత్త జయసూర్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరావు, అశోక్, శేషు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల్లేక వెలవెల బోతున్న.. గ్రామ సచివాలయాలు

- సచివాలయాలపై కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- అధికారుల్లేక పోవడంతో వెనుతిరిగి వెళ్తున్న ప్రజలు
- జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం : టీడీపీ జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు



**కోడుమూరు,మే 16, ప్రభాతవార్త :**
ప్రభుత్వ పరిపాలన విధానాలను నిరంతరం ప్రజలకు సేవలందించేందుకు ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాలు విధుల నిర్వహణ గాడితప్పుతో ంది. సచివాలయాలల్లో పనిచేసే అధికారుల పనితీరుపై స్థానిక మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం అందించే సేవలను అందుకోలేక పోతు న్నారన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. గాక గ్రామ సచివాలయాలల్లో పనిచేసే అధికారులు ప్రజలకు సేవలందించడంలో నిర్లక్ష్యం వహిస్తే శాఖా పరంగా చర్యలు తీసుకునేందుకు ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ టోల్ ఫ్రీ నెంబర్లు అక్కడ కానరాక పోవడం గమనార్హం. దీంతో సచివాలయాలల్లో పనిచేసే అధికారులెప్పుడో స్తారో .., ఇప్పుడుంటారో తెలియక వారి కోసం గంటల తరపడి వేచి ఉండాల్సిన పరిసి ్థతులు ఏర్పడుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. మరి కొంత మంది వారి కోసం ఓపిక నశించి పదే .. పదేగా పలుసార్లు ... ఫోన్లు చేస్తే మీరు .. రేపు రండి ... అనే సమాధానం ఇచ్చే వారు కొందరైతే మరి కొందరు ఫోన్లు ఎత్తక ఇబ్బందులకు గురిచేసేవారు మరికొందరు న్నారనే విషయాలను ప్రజలు బహిరంగంగా ఆరోపణలు చేయడం కొసమెరుపు. ఇల్లాంటి ఇబ్బందులే గాక మరి కొన్ని గ్రామ సచివాలయాలల్లో పనిచేసే అధికారులు వేల పాలలు పాటించక పోవడంతో ఆ కార్యాలయాలల్లో అధికారుల దర్శనం కోసం వచ్చే ప్రజలకు అక్కడున్న ఖాళీ కుర్చీలు దర్శనమివ్వడం శోచనీయం. ఇలాంటి సంఘటనలు ఎక్కడో కాదు .. మండల కేంద్ర మైన కోడుమూరు పట్టణంలోని 4వ గ్రామ సచివాల యంలో అధికారులు విధుల నిర్వహణలను గాలికొది లేయడంతో అక్కడున్న కార్యాలయంలో అధికారుల్లేక పోవడంతో వెలవెలబోవడం విచారకరం. ఇది ఇలా ఉండగా మండల కేంద్రాలల్లోనే పరిస్థితి ఇలాగుంటే ఇక ఆయా గ్రామాలల్లో ఉండే గ్రామ సచివాలయాల పనితీరు ఎలాగుంటున్నాయోనన్న సందేహాలు వ్యక్తం అవుతు న్నాయి. గ్రామ సచివాలయల పనితీరుపై మండల స్థాయి అధికారుల పర్యవేక్షణల్లేక పోవడంతోనే సచివాలయా లలో పనిచేసే అధికారుల విధుల నిర్వహణలు ఆడింది .. ఆట పాడింది పాటగా మారుతున్నాయని ఆయా గ్రామ ప్రజలు పెదవిరుస్తున్నారు. వేల పాలలు పాటించని సచివాలయ అధికారుల పనితీరుపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తా : గ్రామ సచివాలయ కార్యాలయాలల్లో పని చేసే అధికారులు వేల పాలలు పాటించడం లేదని వారిపై తాను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోతున్నట్లు జిల్లా టీడీపీ మైనార్టీ ఉపాధ్యక్షులు జంకానం ఇంతియాజ్ భాష తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అందించే ప్రజా సంక్షేమ పథకాల కోసం ధరఖాస్తు చేసుకునే వారందరికీ గ్రామ సచివాలయ సేవలు ఎంతో అవసరమన్నారు. అయితే కోడుమూరు పట్టణంలోని 4వ సచివాలయ అధికారులు విధులకు గైర్హాజరవుతున్నారన్నారు. కార్యాలయంలో అధికారుల్లేక పోవడంతో కార్యాలయంలో ఖాళీ కుర్చీలు కనిపిండంతో అక్కడికి వచ్చే ప్రజలు వెనుతిరిగి వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని విచారం వ్యక్తం చేశారు. కార్యాలయంలో పనిచేయాల్సిన కార్యదర్శితో పాటు విఆర్వో, మహిళా పోలీస్, ఇంజనీర్ అసిస్టెంట్, ఎఎన్ఎం, హెల్పర్ అసిస్టెంట్స్ ఉండాల్సిన వారిలో ఏ ఒక్కరూ ఉండగా కార్యాలయం లేక పోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇలాంటి అధికారుల పనితీరు వల్ల కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నారని, అలాంటి అధికారులపై వెంటనే సంబంధిత ఉన్నతాధికారులు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ట్రాఫిక్ మళ్లింపు సీఎం ప్రోగ్రాం సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు

**కర్నూలు, మే 16, ప్రభాతవార్త :**
ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర, స్వచ్ఛఆంధ్రా కార్యక్రమమునకు కర్నూలు పట్టణానికి వస్తున్న సందర్భంగా శనివారము ఉదయము 5 నుండి సాయంకాలము 6 గంటల వరకు ట్రాఫిక్ మళ్లింపు ఉంటుంది. ఈ మేరకు కర్నూలు ట్రాఫిక్ పోలీసులు మళ్లించిన ట్రాఫిక్ రూట్ లను తెలిపారు. ఆత్మకూరు, నందికొట్కూరు నుండి వచ్చు వాహనములు గార్గేయపురం ఎన్ హెచ్ 350సీ మీదుగా సఫా కాలేజీ, రింగు రోడ్, గుత్తి పెట్రోల్ బంక్, బళ్లారి చౌరస్తా మీదుగా ఆర్టిసి బస్టాండ్ కు వెళ్ళవలెను. నంద్యాల, ఆత్మకూరు, నందికొట్కూరు, డోన్ వైపు వెళ్ళు వాహనంలు ఆర్టీసీ బస్టాండ్ నుంచి బళ్లారి చౌరస్తా, గుత్తి పెట్రోల్ బంక్, రింగురోడ్ సఫ్ఫా కాలేజ్ మీదుగా ఎన్ హెచ్ 40 మరియు ఎన్.హెచ్ 350 సి హైవేల నుండి వెళ్ళవలెను. డోను, అనంతపురం వైపు నుండి వచ్చు వాహనములు గుత్తి పెట్రోల్ బంకు, చేన్నమ్మ సర్కిల్, బళ్లారి చౌరస్తా మీదుగా ఆర్టీసీ ఒక్క నిమిషం బస్టాండ్ కు వెళ్ళవలెను కావున ప్రజలు దూర ప్రాంతాల్లో ఉన్న తమకు సంబంధించిన వారికి, బంధువులకు కర్నూల్ పట్టణంలో ట్రాఫిక్ మళ్లింపు ఉన్న విషయము తెలియజేసి వారి మార్గం సుగమం చేసుకొని ప్రయాణించి పోలీసువారికి సహకరించాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూల్ డి.ఎస్.పి శ్రీ బాబు ప్రసాద్ తెలపడం అయినది.

## చల్లా విఘ్నేర్‌రెడ్డి అక్రమ అరెస్టు




**అవుకు, మే 16, ప్రభాతవార్త:**
అవుకుపట్టణంలోని చల్లారామకృష్ణారెడ్డి కుమారుడు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి అక్రమ అరెస్టు గురువారం భూ లక్ష్మీచెన్నవకేశవ స్వామి తిరుకళ్యాణం సందర ్భంలో రథోత ్సవ కార్యక్రమంలో చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి టిడిపి నాయకుల మధ్య సంఘర్షణలో భాగంగా విఘ ్నేశ్వర్‌రెడ్డిపై రెడ్‌బుక్‌రాజ్యాంగంలో భాగంగా మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ప్రొద్బలంతో విఘ్నేశ్వర్‌రెడ్డి అక్రమ అరెస్టు అ అక్రమ అరెస్టును ఖండించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి బనగానపల్లె అవుకు మెట్ట సమీపంలో అరెస్టుచేసి బేతం చెర్లకు పోలీసులు తరలించారు. చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి మీద 307, హత్యాయత్నం కేసు నమోదుచేసిన పోలీసులు, బనగానపల్లె నియోజకవర్గంలో ఇప్పటి వరకు 100 మందిపై అక్రమ అరెస్టుచేసి జైలుకు పంపిన మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అక్రమ కేసులు బనాయిస్తున్న ఏ ఒక్క తెలుగుదేశం పార్టీ నాయకుడిని విడిచిపెట్టె ప్రసక్తిలేదంటూ మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి టిడిపి నాయకులు వత్తాసు పలుకుతున్న అధికారులు బారీమూల్యం చెలి ంచుకోక తప్పదని మాజీ ఎమ్మెల్యే కాటసాని హెచ్చరించారు.

## మంత్రి నివాసానికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**బనగానపల్లె, మే 16, ప్రభాతవార్త:**
రాష్ట్ర మైనార్టీ న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌తో కలిసి బనగానపల్లెలోని రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మం త్రి నివాసానికి వచ్చిన స్పీకర్ అయ్యన్న పాత్రుడికి మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఘన స్వాగతం పలికారు. బనగానపల్లె నియోజకవర్గ స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి స్పీకర్ అయ్యన్నపాత్రుడు మంత్రి ఎన్ఎండి ఫరూక్‌లకు పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించి సాదర స్వాగతం పలిన మంత్రి బీసీ, మంత్రి ఎన్ఎండి ఫరూక్‌లు స్వాగతం పలికారు. అలాగే మం త్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆయన సతీమణి బీసీ ఇందిరమ్మ దంపతులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ స్పీకర్‌కు శ్రీవెంకటేశ్వరసా ్వమి ప్రతిమను అందజేశారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదలకు భరోసాగా సిఎం రిలీఫ్ ఫండ్


– ఎమ్మెల్యే బుడ్డా

**వెలుగోడు, మే 15, ప్రభాతవార్త:** పేదలకు భరోసాగా సిఎం రిలీఫ్ నిలుస్తుందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే స్వగ్రామం వెల్పునూరు గ్రామంలో నియోజకవర్గానికి చెందిన 35 మంది వివిధ అనారోగ్యకారణాలతో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధి కోసం ధరఖాస్తు చేసుకోగా మంజూరైన 16,23,711ల విలువైన చెక్కులను లబ్దిదారులకు పంపిణి చేశారు.ఈ సందర ్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ వైద్యపరంగా అపదలో ఉన్నవారికి సకలంలో చికిత్సకోసం అంది స్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు, పార్టీలకతీతంగా కేవలం అర్హతే అధారంగా సిఎం రిలీఫ్ ఫండ్‌లు అందిస్తున్నార న్నారు. ఈసందర్భంగా చెక్కులు అందుకున్న వారు ఆమట్లాడుతూ వైద్య సహాయం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందించిన నిధులు తమకు అందేలా కృషిచేసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

– ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే

**ఆదోనిలీగల్, మే16, ప్రభాతవార్త;**



ఆదోని మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్, వైఎస్సార్సీపీ నాయకుడు కురువ రాముడిని శుక్రవారం ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద రెడ్డి పరామర్శించారు. ఇంటికి వెళ్లి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల అనారోగ్యానికి గురైన కురువ రాముడు హైదరాబాద్‌లో చికిత్స పొంది ఆరోగ్యంగా ఇంటికి రావడం జరిగిం దన్నారు. ఆయన త్వరగా కోలుకోవడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని సేవలు అందించాలని మాజీ ఎమ్మెల్యే ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో వైఎస్సార్సీపీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రకాంత్‌రెడ్డి ఉన్నారు.

## ప్రజల నుంచి వచ్చిన పలు వినతులను స్వీకరించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

**: గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని అధికారులను ఆదేశించిన మంత్రి**

**బనగానపల్లె రూరల్ (మే 16) ప్రభాతవార్త:**
వేసవి కారణంగా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. అదే సమయంలో క్షేత్ర స్థాయి ప్రజల నుంచి వచ్చే ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు మంత్రి సూచించారు. శుక్రవారం సాయంత్రం బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన పలు అర్జీలను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి స్వయంగా స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని బాధితులకు హామీ ఇవ్వడం జరిగింది. అలాగే చట్టబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో మంత్రి సంబంధిత అధికారులతో అక్కడికక్కడే చరవాణి తో మాట్లాడి ఆయా సమస్యలకు పరిష్కరించడం జరిగింది. వేసవి కావడంతో తాగునీటి సమస్యలు ఎక్కువగా వస్తున్న క్రమంలో వాటిని సత్వరమే పరిశీలించాలని అధికారులను ఆదేశించడం జరిగింది.. ముఖ్యంగా పెన్షన్లు, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనపై ఆయా గ్రామాల ప్రజలు మంత్రి దృష్టికి తీసుకురాగా.. ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించడంతో బాధితుల నుంచి సర్వత్రా సంతోషం వ్యక్తమైంది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.



## ఎసిబి చేతికి చిక్కిన విద్యుత్ ఎడిఇ రవికాంత్‌చౌదరి, బిల్ ఆపరేటర్ ప్రతాప్



**రుద్రవరం, మే 16, ప్రభాతవార్త**
ఒక అవినీతి చేపను ఏసిబి అధికారులు వలపన్ని పట్టుకున్నారు. బాధితుల ఫిర్యాదుమేరకు పకడ్బందీ వ్యూహంతో ఏసిబి పోలీసులు అధికారిని, సహకరించిన వ్యక్తిని అదుపులోనికి తీసుకున్నారు. రుద్రవరం మండలపరిధిలోని చిన్నకంబలూరు మెట్ట వద ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్లో ఎసిబి అధికారులు శుక్రవారం మెరుపుదాడి చేశారు. ఈ దాడిలో బిల్లు ఆపరేటర్ ప్రతాప్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఎసిబి డిఎస్‌పి సోమన్న వివరాల మేరకు చిన్నకంబలూరు గ్రామానికి చెందిన రామకృష్ణాచారి, లింగమూర్తి అనే రైతులు ఏడాది క్రితం తమకున్న 2.50ఎకరాల భూమిలో విదు ్యత్‌స్థంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుచేసుకోవడానికి విద్యుత్ ఉన్నతాధికారులకు దరఖాస్తు చేసుకున్నారన్నారు. దరఖాస్తును పరిశీలించిన అధికారులు సంబంధిత రైతులకు ట్రాన్స్‌ఫార్మర్ , నాలుగు విద్యుత్ స్థంభాలు మంజూరు చేయాలని ఆదేశాలు జారీచేశారన్నారు. దీంతో రైతులు ఎడిఇ రవికాంత్‌చౌదరిని కలిసి తమకు తొందరగా విద్యుత్‌స్థంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయాలని కోరారన్నారు. దీంతో ఆయన మంజూరు చేయాలంటే రూ.50వేలు ఇవ్వాలని రైతులను డిమాండు చేశారన్నారు. రైతులు అంత ఇవ్వలేమని రూ20వేలు ఇస్తామని చెప్పడంతో అందుకు ఒప్పుకోలేదని రూ.30వేలు ఇస్తే ట్రాన్స్‌ఫార్మర్, స్థంభాలు ఇస్తామని చెప్పడంతో రైతులు ఎడిఓతో ఒప్పందం కుదుర్చుకుని కర్నూలులోని అవినీతినిరోధక శాఖ కార్యాలయంలో అధికారులకు ఫిర్యాదు చేశారన్నారు. దీంతో వారికి రూ.30వేల రూపాయలు రంగు పూసిన నోట్లను అందజేశామన్నారు. వీటిని తీసుకుని రైతులు ఎడిఇ రవికాంత్‌చౌదరికి ఇవ్వాలని ఫోన్ చేయగా ఆయన చిన్నకంబలూరు గ్రామంలో పనిచేస్తున్న బిల్ ఆపరేటర్ ప్రతాప్‌కు రూ.30వేలు ఇవ్వాలని చెప్పడంతో అతనికి అందజేయగా వెంటనే దాడి చేసి అదుపులోనికి తీసుకుని విచారణ చేపట్టామన్నారు. అలాగే ఎడిఇ రవికాంత్‌చౌదరిని అదుపులోనికి తీసుకుని విచారణ చేపట్టామన్నారు. ఇరువురిపై కేసు నమ ోదు చేసి దర్యాప్తు చేసు ్తన్నామని డిఎస్‌పి సోమన్న తెలిపారు. ఈ దాడిలో ఎసిబి సిఐ కృష్ణయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## నల్లమల దళాదిపతి కోసం ఛత్తీష్‌గడ్ పోలీసులు..!?

**: మావోయిస్టు ఆచూకి కోసం వడ్లరామాపురంలో అన్వేషణ చేసిన పోలీసులు**
**: ఒక్కసారిగా ఉలికి పాటుకు గురైన జిల్లా పోలీసు యంత్రాంగం**
**: 25ఏళ్ళ క్రితం కనుమరుగైన మావోయిస్టు నేడు తెరపైకి**

**ఆత్మకూరు,మే16,ప్రభాతవార్త:**
నల్లమల దళాదిపతి కోసం చత్తీష్‌గడ్ పోలీసులు...!? అన్వేషణ చేస్తున్నారా 25ఏళ్ళ క్రితం కనుమరుగైన మావోయిస్టు నేడు తెరపైకి రావడంలో అంతర్యం ఏమిటి ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ విషయంపై పట్టణంలో ఎటూ చూసిన చర్చనీయాంశంగా మారింది. అసలుకు మావోయిస్టులు ఉన్నారా లేక కనుమరుగు అయ్యారా అనే విషయం తెలుసుకుందాం... ఒక్కప్పుడు నల్లమల పేరు చెప్పగానే పోలీసులకు ముచ్చమటలు పట్టేవి. వివిద దళాదిపతులు ఇక్కడే ఉంటూ వారి కార్యాకలపాలను నడిపేవారు. అయితే టెక్నాలాజి మారుతున్న నేపద్యంలో నల్లమల ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు మనురుగు అయ్యాయని పోలీసులు ఉన్నతాధికారులు నివేదికలు ఇచ్చేవారు. అయితే గత ఆరు నెలల నుంచి వార్తా జాతీయ దిన పత్రికలో నల్లమల ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు... ప్రజాప్రతినిధులు టార్గెట్ అనే వాస్తవ కథనాలు వ్రాసుకుంటూ వస్తునే ఉన్నాం. ప్రస్తుతం తెలంగాణ, చత్తీష్‌గడ్ రెండు రాష్ట్రాల సరిహద్దులో మావోయిస్టుల కోసం గత నెల రోజుల నుంచి పోలీసులు కూబింగ్ నిర్వహించిన విషయం అందరికి తెలిసిందే. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని వడ్లరామాపురం గ్రామానికి చెందిన దళాదిపతి మావోయిస్టు ఆచూకి కోసం చత్తీష్‌గడ్ పోలీసులు నాలుగు రోజుల క్రితం అన్వేషణ చేసిన్నట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఒక్కసారిగా జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమై నల్లమల దళాదిపతి కోసం పోలీసులు రావడంపై అలర్టు అయిన్నట్లు సమాచారం. ఏదిఏమైన్నప్పటికి 25ఏళ్ళ క్రితం కనుమరుగైన మాయిస్టుల ఉనికి మళ్లీ నేడు తెరపైకి రావడంతో పట్టణంలో ఎటూ చూసిన చర్చించుకోవడం హాట్‌టాఫిక్‌గా మారిందని చెప్పవచ్చు.



## సమయపాలన పాటించని అధికారులపై ఆగ్రహం - ఎంఎల్ఏ గిత్త జయసూర్య

**పగిడ్యాల, మే 16, ప్రభాతవార్త**
సమయపాలన పాటించనీ అధికారులై ఎంఎల్ఏ గిత్త జయసూర్య ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కారవేదికలో ప్రజల నుండి వినతిపత్రాలను ఎంఎల్ఏ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ గిత్త జయసూర్య మాట్లాడుతూ అధికారులు సమయ పాలన పాటించడంలేదనీ వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనీ అసహనం వ్యక్తం చేశారు. నీటిపన్ను, ఇంటి పన్ను వసూళ్లు చేస్తూన్నారాలేదా అని ప్రశ్నించారు. నీటి పన్ను గ్రామ కమిటీ వసూలు చేస్తుందనీ పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి సమాదానం ఇవ్వడంతో మీరు ఏమి చేస్తున్నారనీ ఎంఎల్ఏ అన్నారు. గ్రామ కమిటీ నీటిపన్నులు వసూలుకు సంబంధించిన వివరాలు తమకు అందజేయాలన్నారు. బస్టాండు సమీపంలో గంగాధరెడ్డి రహదారిని ఆక్రమించుకొని ఇంటిని నిర్మించుకున్నందున రాకపోకలకు అసౌకర్యంగా ఉన్నందున ఇంటిని కూల్చివేయాలనీ పోలీస్‌లతో మాట్లాడి బందోబస్తు ఏర్పాటు చేస్తామనీ చెప్పారు. ఎస్సీలకు సబంధించిన స్థలంలో ఇంటిని నిర్మించుకున్నారనే అనుమానం ఉందన్నారు. అక్రమంగా నిర్మించుకున్న ఇంటికి సంబందించి హౌసింగ్ అధికారులు నివేదిక అందజేయాలనీ ఆదేశించారు. లక్ష్మాపురం గ్రామ పొలిమేరలో ఎక్కువ శాతం వ్యవసాయబావుల కింద రైతులు పంటలు పండించుకుని జీవనం సాగిస్తున్నారనీ, అయితే విద్యుత్ సమస్యవల్ల రైతులు ఇబ్బందులకు గురికావలసిపరిస్థితి నెలకొందనీ కావున రైతుల సంక్షేమం దృష్టిలో వుంచుని విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి హెల్పర్లను ఇద్దరిని ఏర్పాటు చేయానీ లక్ష్మాపురం గ్రామ రైతుల తరుపున టిడిపి యువనాయకులు మద్దిలేటి గౌడు ఎంఎల్ఏకు వినతిపత్రం సమరి ్పంచారు. పగిడ్యాల నుండి నందికొట్కూరు వెళ్లె రోడ్డు ఇరువైపుల గుంతల మయంగా మారిందనీ, దీనివల్ల వాహనాల రాకపోక లకు ఇబ్బందిగావుండటంతో పాటు తరచుగా ద్విచక్రవాహనాలపై వెళ్తున్న పలువురు ప్రమాదాల బారినపడగా కొందరు మృత్యువాతకు గురికావడం జరిగిందనీ, కావున రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలనీ ఎంఎల్ఏకు గ్రామస్తులు వినతిపత్రం సమరిప్చారు. రోడ్డు నిర్మాణం గురించి అసెంబ్లీలో కూడా మాట్లాడటం జరిగిందనీ, త్వరలో రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభిస్తానని ఎంఎల్ఏ గిత్త జయసూర్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుమిత్రమ్మ, సిడిపిఓ కోటేశ్వరమ్మ, పంచాయతీరాజ్ డీఈ ధనిబాబు,ఎంఈఓ -1,పి. సుభాన్, ఎంఈఓ -2 మురళీనాథ్‌రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ మధ, ట్రాన్స్‌కో ఎఈ క్రాంతి కుమార్, ఎపిఎం కళావతి, ఈఓఆర్‌డి నాగేంద్రయ్య,పంచాయతీ కార్యదర్శులు, విఆర్‌ఓలు, సంబంధిశాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.



## మూడు పద్ధతులు పాటించండి

– అనారోగ్యాన్ని దూరం చేయండి
– డిఎంఅండ్‌హెచ్‌ఓ డా.ఆర్.వెంకటరమణ

**నంద్యాల, మే 16, ప్రభాతవార్త ప్రతినిధి**
పరిశీలించండి– శుభ్రం చేయండి–మూతలు పెట్టండి అనే మూడు పద్ధతుల ద్వారా డెంగ్యూను ఓడించాలని డిఎం అండ్‌హెచ్‌ఓ ఆర్.వెంకటరమణ పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రపంచ డెంగ్యూదినోత్సవం సందర్భంగా డిఎంఅండ్‌హెచ్‌ఓ, జిల్లామలేరియా అధికారి కామేశ్వరరావు ఆధ్వర్యంలో నంద్యాలలో అవగాహనర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయం నుంచి ప్రారంభమై సాయిబాబానగర్ అర్చీవరకు కొనసాగింది. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ డెంగ్యూవ్యాధి మంచినీటిలో పెరిగే ఎడీస్ అనే ఈజిప్టు దోమ కాటువల్ల వస్తుందన్నారరు. ఈ దోమ పగటిపూట కుడుతుందన్నారు. దోమలు కుట్టకుండ ప్రతి ఒక్కరు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇళ్లలో రాత్రివేళ వేపాకు పొగ వేసుకోవాలన్నారు. దోమలు చిన్నవే అయినప్పటికి వాటి కలిగే నష్టాలు అధికమన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని నీరు నిల్వలేకుండ చేస్తే దోమలు వృద్ధిచెందవన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి దోమల ఉత్పత్తి ్తని అరికట్టడంలో భాగస్వామ్యులు కావడంతో పాటు ముందస్తు జాగ్రత్తలు పాటించి వ్యాధులను అరికట్టేందుకు సహకరించాలని వెంకటరమణ కోరారు. ఈ కార్యక్రమంలో పొగ్రాంఅధికారులు డా.సుదర్శన్‌బాబు, డా.అంకిరెడ్డి, డా.కాంతారావు, అసిస్టెంట్ మలేరియా అధికారి ఇంచార్జి ఎస్.రామవిజయరెడ్డి, నంద్యాల సబ్‌యూనిట్ అధికారి డి.వెంకటేశ్వరరెడ్డి, కార్యాలయ సిబ్బంది, నంద్యాల పట్టణ ఆరోగ్యకార్యకర్తలు, ఆశలు పాల్గొన్నారు.

## మార్కులు తక్కువ వచ్చాయని ఉరి వేసుకొని ఆత్మహత్య

– పదోతరగతిలో మార్కులు తక్కువ వచ్చాయంటూ విద్యార్థినీ ఆత్మహత్య..

**వెల్దుర్తి,మే16,ప్రభాతవార్త**



మండలంలోని రామళ్లకోట గ్రామంలో శుక్రవారం పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థినీ సయ్యద్ కరీష్మాబీ(15) ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతిచెందింది.ఆ విద్యార్థినీ తండ్రి ఇదురుస్‌బాష తెలిపిన వివరాల మేరకు తన కుమార్తెకు పదోతరగతి పరీక్ష ఫలితాల్లో పాసయ్యింది కాని మార్కులు తక్కువగా వచ్చాయని పదే పదే తమతో చెప్తూ బాధపడేదన్నారు.దీంతో మనస్తాపం చెంది ఈ ఘోరానికి పాల్పడిందన్నారు.తమ కుమార్తె ఉన్నత చదువులు చదువుకొని వృద్ధిలోకి రావాలని కోరుకున్న ఆ తల్లితండ్రులకు ఈ ఆత్మహత్యతో తీవ్ర ఆవేదనకు లోనయ్యారు.అందరితో బాగా పలకరించే అమ్మాయి అకస్మాత్తుగా ఇలా చేసుకోవడంతో వారు ఉంటున్న కాలనీలో విషాద ఛాయలు అలముకున్నాయి.అతని ఫిర్యాదు మేరకు వెల్దుర్తి ఎస్ఐ అశోక్ కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.

## పిచ్చికుక్క వీరంగం.. నలుగురిపై దాడి..

–నలుగురిని కరిచిన పిచ్చికుక్క..

**కోసిగి, మే 16 ప్రభాతవార్త :** పిచ్చికుక్క గ్రామంలో వీరంగం చేసి నలుగురిపై దాడి చేసి కరవడంతో గాయాల పాలయ్యారు..కోసిగి గ్రామంలో గురువారం రాత్రి పిచ్చికుక్క నానారభస చేసింది.. దీంతో అటుగా వెళ్తున్న నలుగురిపై దాడి చేసింది.. దీంతో 9 వార్డుకు చెందిన నరసప్పను. అలాగే భీమయ్య అనే యువకుడి కాలు పిక్కను కరిచింది..అంతేకాక ఐదో వార్డుకు చెందిన వీరేష్ అనే వ్యక్తిపై కూడా దాడి చేసి కాలు పిక్కను కొరికింది.. ఇక మూడో వార్డుకు చెందిన మరో వ్యక్తివీరేష్ అనే వ్యక్తిపై కూడా దాడి చేసి గాయ పరిచినట్లు వైద్యాధికారి డాక్టర్ మనోజ్‌కుమార్ తెలిపారు..ఈ పిచ్చికుక్క కరవడంతో బాధితులు హుటాహుటినకోసిగి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్సచేయించుకున్నారు.. కుక్క కొరికిన ప్రాంతాన్ని శుభ్రం చేసి బాధితులకు ఇంజక్షన్ ఇచ్చి మందులను కూడా ఇచ్చారు.ఈ సందర్భంగా డాక్టర్ మనోజ్‌కుమార్ మాట్లాడుతూ పిచ్చికుక్క నలు గురిని కరవడంతో దాని నుండి రాబిస్ అనే వ్యాధి సంక్రమిస్తుందని.. అయితే ఇదిమందుల ద్వారా నయం అవుతుందన్నారు.. కాగా పిచ్చికుక్క కరచిన వ్యక్తులు జాగ్రత్తలు పాటించాలని తలకు నీళ్ల పోసుకోరాదని, ముఖ్యంగా వర్షకాలంలోతడవరాదన్నారు.. ఎక్కువ శాతం ఇంజక్షన్లు, మందులను వాడాలని సూచించారు.. గ్రామంలో కుక్కలు స్వైర వీరంగం చేస్తున్నాయని, బయటకు రావాలంట నేభయపడుతున్నట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు.. పిచ్చికుక్కతో పాలు గ్రామ కుక్కలను పట్టుకుని దూరంగా వదలాలని అధికారులు ఇందుకు నిర్లక్ష్యంగావ్యవహరిస్తుండడంతో ఇలా గ్రామంలో కుక్కలు దాడులకు పాల్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఇప్పటికైన అధికారులు స్పందించి కుక్కలనుండి తమను కాపాడాలని కోరుతునా ్నరు..

## క్లోరినేషన్‌ను తనిఖీ చేసిన ఎంపిడిఓ

**రుద్రవరం, మే 16, ప్రభాతవార్త**
మండలకేంద్రమైన రుద్రవరంలో శుక్రవారం ఇన్‌లైన్ క్లోరినేషన్‌ను ఎంపిడిఓ భాగ్యలక్ష్మి తనిఖీ చేశారు. అలాగే రుద్రవరంలోని శివాల యంవీధిలో ఉన్న ఆర్‌ఓ ప్లాంటును తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ సుబ్రమణ్యం, పంచాయతీ కార్యదర్శులు గోపాల్, మల్లికార్జునరెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

